జూన్ 2004  Rs. 10 /-

చందమామ

G-man



చందమామ

నిర్వహిస్తున్న

''కలలు కందాం, రండి!'' పోటీ

భారత రాష్ట్రపతి డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం పిల్లలతో ముచ్చటించేప్పుడల్లా, ''దేశ భవిష్యత్తును గురించి గొప్పగా కలలు కనండి. నిరంతర కృషితో కన్న కలలను సాకారం చేసుకోండి,'' అంటూ పిల్లలకు ఉత్తేజం కలిగిస్తున్న విషయం మనకు తెలుసు. రిపబ్లిక్ దినం సందర్భంగా జనవరి 25వ తేదీ ఆయన దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రసంగానంతరం కొందరు పిల్లల చేత ఒక ప్రమాణం చేయించారు. మన యువపాఠకుల కోసం పది అంశాల ఆ ప్రమాణం ఇక్కడ పొందుపరుస్తున్నాం:

1. నేను శ్రద్ధగా చదివి, అంకితభావంతో పనిచేస్తాను. చేసే ప్రతి పనిలోనూ నైపుణ్యం సాధిస్తాను.
2. కనీసం పదిమంది నిరక్షరాస్యులకైనా చదవడం, రాయడం నేర్పుతాను.
3. కనీసం పదిమొక్కలైనానాటి వాటిని జాగ్రత్తగా పెంచే బాధ్యతను చేపడతాను.
4. గ్రామ సీమలకూ, పట్టణ ప్రాంతాలకూ వెళ్ళి, అక్కడ తాగుడు, జూదం లాంటి దుర్వ్యసనాలకు లోనైన వారిలో కనీసం ఐదుగురినైనా, ఆ వ్యసనాల నుంచి శాశ్వతంగా బయటపడేలా చేస్తాను.
5. సాటి మనుషుల బాధలు పోగొట్టడానికి శాయశక్తులా ప్రయత్నిస్తాను.
6. ఎలాంటి కుల మత భాషా భేదాలనూ పాటించను.
7. నిజాయితీగా ఉంటూ, అవినీతి రహిత సమాజం కోసం పాటుపడతాను.
8. ఆదర్శ పౌరుడిగా పెరిగి పెద్దవాడినై నాకుటుంబ గౌరవం పెంపొందడానికి కృషి చేస్తాను.
9. మానసిక, శారీరక వికలాంగుల పట్ల స్నేహంగా ఉంటూ, వాళ్ళు కూడా మన అందరిలాగే మామూలు జీవితం సాగించడానికి దోహదపడేలా శ్రమిస్తాను.
10. నాదేశ అభివృద్ధినీ, నాదేశ ప్రజలు సాధించే ఘన విజయాలనూ చూసి ఆనందిస్తూ, సగర్వంగా వాటిని చాటి చెబుతాను.

ఈ పది అంశాలను సాధించడానికి మీరు చేసిందేమిటో వివరిస్తూ క్లుప్తంగా ఒక వ్యాసం రాసి వచ్చే స్వాతంత్ర్యదినంలోగా మాకు పంపండి. ఈ సందర్భంగా మన బాలబాలికలకు చందమామ ఒక వ్యాసరచన పోటీ నిర్వహిస్తోంది. 8 నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలు ఈ వ్యాసరచన పోటీలో పాల్గొనవచ్చు.

పోటీలో పాల్గొని ఆకర్షణీయమైన బహుమతులు గెలుపొందండి!

ఉత్తమమైన వ్యాసం నవంబర్ 2004 సంచికలో ప్రచురింపబడుతుంది.

ఆఖరు తేదీ ఆగస్టు 31, 2004

నిబంధనలు, బహుమతుల వివరాలు, ఎంట్రీలతో జతచేయవలసిన కూపన్ కోసం జూలై 2004 సంచిక చూడండి!



ఒలింపిక్ క్విజ్ కాంటెస్ట్

nutrine & చందమామ

ప్రథమ బహుమతి



కెమేరాలు

ద్వితీయ బహుమతి



కాల్క్యులేటర్లు

బంపర్ బహుమతి



ఏసర్ కంప్యూటర్

2 0 0 1 మే లో ప్రారంభించబడిన న్యూట్రిన-చందమామ ఒలింపిక్ క్విజ కాంటెస్ట్ ఆరునెలల వరకు కొనసాగుతుంది. కింద ఇవ్వబడే ప్రశ్నలు ఆసక్తికరంగానూ, క్రీడల పరిజ్ఞానాన్ని పెంపొందించేవిగానూ ఉంటాయి. వాటికి సరైన సమాధానాలను ఎంపికచేసి, ఎంట్రీ ఫారాన్ని పూర్తిచేసి, న్యూట్రిన చాక్లెట్ ఎక్లర్స్ 5 రేపర్స్‌తో పాటు ఈ పేజీని కత్తిరించి ముగింపు తేదీలోగా న్యూట్రిన్ చందమామ కాంటెస్ట్, చందమామ ఇండియా లిమిటెడ్, **82 డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈక్కాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097**కు పంపండి.

ఇది ఒక అఖిల భారత పోటీ. ప్రతినెలా ఈ పేజీ కోసం చూడండి. పోటీలో పాల్గొనండి. నెలనెలా 3 కొనికా కెమేరాలు, 10 కాల్క్యులేటర్లు, 50 న్యూట్రిన్ స్వీట్ హాంపర్స్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా ఇవ్వబడతాయి. 5 నెలల పోటీ అనంతరం, 6వ నెలలో జరిగే బంపర్ డ్రాలో, విజేత సాధారణ బహుమతులతో పాటు ఒక పర్సనల్ కంప్యూటర్‌ను కూడా అందుకుంటారు. 6 నెలలు జరిగే అన్ని పోటీలలోనూ పాల్గొనేవారికి మాత్రమే బంపర్ డ్రాలో పాల్గొనే అర్హత ఉంటుంది. బంపర్ డ్రా ఫలితాలు డిసెంబర్ నెలలో పోస్టు ద్వారా తెలియజేయబడగలవు

న్యూట్రిన్-చందమామ ఒలింపిక్ క్విజ్ కాంటెస్ట్-2

మీకు తెలుసా?



ఒలింపియా లో గత మార్చి 25వ తేదీ ఒలింపిక్ జ్యోతి వెలిగించబడింది. ఈ సంవత్సరం ఫస్ట్ టార్చ్ బేరర్ అయిన ఒలింపియన్ జావలిన త్రోయర్ కోస్టాస్ గాట్సియక్షడిస్‌కు అది అప్పగించబడింది. ఆ జ్యోతి జూన 10వ తేదీ ఇండియా గుండా వెళుతుంది.

క్రింది ప్రశ్నలను జాగ్రత్తగా చదివి సరైన సమాధానాన్ని నిర్ణీత ఖాళీ బాక్స్‌లో టిక్ [✓] మార్కుతో సూచించండి.

1. ఒలింపిక్ మారథాన రేసులో రికార్డు చేయబడిన అత్యంత వేగవంతమైన సమయం ఎంత?
   - ☐ 2 గంటలా 19 నిమిషాల 21 సెకనులు
   - ☐ 2 గంటలా 9 నిమిషాల 21 సెకనులు
   - ☐ 2 గంటలా 9 నిమిషాల 41 సెకనులు.
2. ఒలింపిక్స్ పురుషుల లాంగ్ జంప్‌లో ప్రపంచ రికార్డ్ దక్కించుకున్న వారెవరు?
   - ☐ చార్లెస్ ఆస్టిన
   - ☐ జీన గాల్ఫియాన
   - ☐ బాబ్ బీమోన్
3. స్త్రీల హైజంప్‌లో అందుకున్న అత్యధిక ఎత్తు ఎంత?
   - ☐ 1.95 మీటర్లు
   - ☐ 2.00 మీటర్లు
   - ☐ 2.05 మీటర్లు
4. 1988 ఒలింపిక్స్ ఆసియా లోని ఏ నగరంలో జరిగింది?
   - ☐ టోక్యో
   - ☐ సియోల్
   - ☐ బీజింగ్
5. ఈ నెల సంచికలో వెలువడిన న్యూట్రిన అడ్వర్టైజ్‌మెంట్‌లో మొత్తం ఎన్ని (టి) 'T'లు ఉన్నాయో లెక్కగట్టండి. మొత్తం (టి) 'T'ల సంఖ్య ఎన్ని?
   - ☐ 10
   - ☐ 16
   - ☐ 14

పోటీ నిబంధనలు: • న్యూట్రిన, చందమామ సంస్థల ఉద్యోగులు గాని, వారి బంధువులు గాని ఈ పోటీలో పాల్గొనకూడదు • న్యాయ నిర్ణేతలను ఎంపికచేసే హక్కు న్యూట్రిన సంస్థకు మాత్రమే ఉంటుంది • భారతీయ సంతతికి చెందిన 15 ఏళ్ళలోపు పిల్లలు మాత్రమే ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులు • పోటీని పొడిగించడం లేదా ముందుగానే ముగించే ప్రత్యేక హక్కు ఒక్క న్యూట్రినకు మాత్రమే ఉంటుంది • వయసు నిర్ధారించడానికి బర్త్ సర్టిఫికేటును జతపరచాలి • అన్నీ సరైన సమాధానాలుగల ఎంట్రీల నుంచి లాటరీ పద్ధతి ద్వారా విజేతలను ఎంపిక చేయడం జరుగుతుంది • విజేతలకు పోస్టు ద్వారా సమాచారం తెలియజేయబడుతుంది • బహుమతి మొత్తాలు బదులుగా నగదు ఇవ్వబడదు • బహుమతి మొత్తాలు ఇచ్చే గ్యారంటీ వాటి ఉత్పత్తిదారులకు సంబంధించినది మాత్రమే • ఒకపోటీదారు నెలకు ఒకే ఒక ఎంట్రీని మాత్రమే పంపాలి • అలాంటి ఒకటి రెండు పోటీలలో గానీ, మొత్తం ఆరు పోటీలలో గానీ పాల్గొనవచ్చు • ఎంట్రీఫారాలతో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ అంగీకరించబడవు. ఎంట్రీ ఫారంలో మీరు చేసే సంతకం, పోటీ నియమ నిబంధనలకు మీ అంగీకారంగా భావించబడుతుంది. • ముగింపు తేదీ తరవాత చేరే ఎంట్రీలు అంగీకరించబడవు • అన్నీ సరైన సమాధానాలు గల ఎంట్రీలు రానట్టయితే, ఎక్కువ సరైన సమాధానాలు గల ఎంట్రీల నుంచి డ్రా చేయడం జరుగుతుంది • న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయం.

ముగింపు తేదీ : 30 జూన్ 2004

పేరు : ....

వయసు : .... తరగతి : .... పుట్టిన తేదీ : ....

ఇంటి చిరునామా & పిన కోడ్: ....

....

సంతకం : ....





India's largest selling sweets and toffees.

చందమామ

సంపుటి 110 జూన్ 2004 సంచిక:6

ఈ నెల విశేషాలు



భల్లూక మాంత్రికుడు-8

13



స్వార్థంలో పరోపకారం! (బే.క)

19



విష్ణు కథ-6

49



వృద్ధుడి సమయోచిత బుద్ధి!

55



ఈ సంచికలో...

SUBSCRIPTION

For USA and Canada
Single copy $2
Annual subscription $20

Remittances in favour of Chandmama India Ltd.
to
Subscription Division

CHANDAMAMA INDIA LIMITED
No. 82, Defence Officers Colony
Ekkatuthangal, Chennai - 600 097
E-mail :
subscription@chandamama.org

చందా

2004 జూలైసంచిక నుంచి విడిప్రతి రూ.12.00

ఎయిర్ మెయిల్ ద్వారా అన్నిదేశాలకు పన్నెండు సంచికలు రూ: 900

ఇండియాలో బుక్‌పోస్ట్‌ద్వారా రూ.144.00

చందా డబ్బు డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగానీ, మనిఆర్డర్ ద్వారాగానీ 'చందమామ ఇండియా లిమిటెడ్' పేరిట పంపండి.



వ్యవస్థాపకులు
బి. నాగిరెడ్డి - చక్రపాణి

బృహత్తర కార్యక్రమం!

ప్రపంచంలోకెల్లా అతిపెద్ద ప్రజాస్వామ్యమైన మనదేశంలో మరొకసారి సాధారణ ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. మన లోకసభకూ, కొన్ని రాష్ట్రాల శాసనసభలకూ ఎన్నికలు జరిగాయి. వందకోట్లకు పైబడ్డ జనాభాతో, ఆసేతు హిమాచల పర్యంతం విస్తరించిన విశాల దేశంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించడం సామాన్యమైన విషయం కాదు. పటిష్ఠమైన ప్రభుత్వ యంత్రాంగంతో విస్తృతమైన ఏర్పాట్లు జరగాలి. వేలాది పోలింగ్ కేంద్రాలు, ఆధునిక యంత్రాలు, లక్షలాది మంది సిబ్బంది, పోలీసులు, పారా మిలిటరీ బలగం–ఇవన్నీ కలిసి నిర్దిష్ట సమయంలో, ఎన్నికల యజ్ఞాన్ని ప్రశాంతంగానూ, విజయవంతంగానూ నిర్వహించాయి. భారత ప్రజలు ఎన్నికలలో పాల్గొని పద్నాలుగవ లోకసభను ఎన్నుకున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌తో సహా కొన్ని రాష్ట్రాలకు నూతన శాసన సభలు ఎన్నికయ్యాయి. ఎన్నికల భారతాన్ని యావత ప్రపంచం ఆసక్తితో తిలకించింది!

ఇరవైయవ శతాబ్దంలో వలసపాలన అంతరించి స్వాతంత్ర్యం సిద్ధించినప్పటికీ, పలు దేశాలు దానిని ప్రజాస్వామ్యంగా మలచుకోలేక పోయాయి. అవి ఇంకా నియంతత్వం, సైనిక పాలన కిందే కొనసాగుతున్నాయి. అయితే, భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లుతోంది. ఇది మనమెంతయినా గర్వించతగ్గ విషయం!

అయితే, ఒక్కొక్కసారి, ఒక్కొక్క చోట పార్టీ సిద్ధాంతాలను పక్కనపెట్టి–జాతి, కుల, మతాల ప్రాతిపదికపైన ప్రతినిధులను ఎన్నుకోవడం జరుగుతోంది. ఇది ఎంతయినా గర్హించ తగ్గ విషయం. దేశమంటే మట్టికాదు; మనుషులని గురజాడ అన్నారు. అలాగే శ్రీ అరవిందులు భారతమాతను దివ్య స్వరూపిణిగా అభివర్ణించారు. మన ప్రతినిధులుగా మంచి వ్యక్తులు, మంచి మార్గంలో ఎన్నికయినప్పుడే ఆ మాటలకు సార్థకత ఏర్పడుతుంది.

సంపాదకుడు : **విశ్వం**



ఉప్పుగోంగూర!

సుబ్బరామయ్య, తుమ్మలచెరువు గ్రామంలోని ఆస్తిపరుల్లో ఒకడు. అంత ఆస్తివున్నా ఆయనకు కొడుకులు సూరి, చంద్రం కారణంగా ఎప్పుడూ దిగులుగా వుండేది. వాళ్ళిద్దరూ పదీ, పన్నెండేళ్ళ వయసువాళ్ళయినా, ఏమాత్రం లోకజ్ఞానం లేని అమాయకులుగా ప్రవర్తించేవారు.

ఒకసారి సుబ్బరామయ్య ఇంటికొచ్చిన పొరుగూరి బంధువొకాయన, "కొడుకుల గురించి అట్టే దిగులు పడకు. మా ఊరుకు కొత్తగా ఒక పండితుడు వచ్చాడు. ఆయన మనుషుల మనస్తత్వంలో వున్న లోపాలను, సూక్ష్మంగా అంచనా కట్టి సరిదిద్దగలడు," అని చెప్పాడు.

సుబ్బరామయ్య, పండితుణ్ణి చూడబోయాడు. ఆయన సుబ్బరామయ్య చెప్పినదంతా విని, "మనుషుల్లో కొందరు మరీ తెలివిగలవాళ్ళన్నట్టే, మరీ అమాయకులు ఉండడమూ సహజం. నేనే ఏదో ఒకరోజు, మీ ఇంటికొచ్చి నీ కొడుకుల్ని పరీక్షించి చూస్తాను," అన్నాడు.

వారం తర్వాత పండితుడు, సుబ్బరామయ్య ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో సుబ్బరామయ్య కొడుకులిద్దరికీ పళ్ళెంలో అన్నం వడ్డిస్తున్నాడు. పొయ్యిమీద ఉప్పుగోంగూర ఒక పాత్రలో ఉడుకుతున్నది.

సూరి, చంద్రం ఆ గోంగూర కావాలన్నారు. పండితుడు వాళ్ళతో, "అది ఉప్పు చాలా ఎక్కువగా వుండే ఉప్పుగోంగూర. అన్నం ఒక ముద్ద తిని దానికేసి ఒకసారి చూడండి సరిపోతుంది!" అన్నాడు.

అన్నదమ్ములు తినడం ప్రారంభించారు. అంతలో చిన్నవాడు, "అన్నయ్య ఉప్పుగోంగూరకేసి రెండుసార్లు చూశాడు. వాడికి తప్పక జబ్బు చేస్తుంది," అన్నాడు.

అప్పుడు పండితుడు, సుబ్బరామయ్యతో, "నీ కొడుకులిద్దరిలో చిన్నవాడు కాస్త తెలివైనవాడు! ముందుగా వాడితోనే విద్యాబోధ ప్రారంభిస్తాను," అన్నాడు.





నగలపిచ్చి

శేఖరుడికి మూడేళ్ళ వయసులోనే తల్లి పోయింది. పిల్లవాడి ఆలనా పాలనా చూడలేక, తండ్రి గురుస్వామి, మహంకాళి అనే అమ్మాయిని రెండోపెళ్ళి చేసుకున్నాడు. ఆమె కాపరానికి వచ్చి నెల తిరక్కుండానే, ఆమె గయ్యాళి అనే విషయం తెలిసిపోయింది, గురుస్వామికి.

మహంకాళి, భర్తను లెక్క చేసేదికాదు. డబ్బు తన ఆడంబరాలకు విచ్చల విడిగా ఖర్చు చేసేది. ఆమెకు తగని బంగారం పిచ్చి!

మూడెకరాల పొలం మీద వచ్చే ఆదాయంతో గుట్టుగా సంసారం నెట్టుకు వస్తున్న గురుస్వామికి, మహంకాళి దుబారా ఖర్చులు తలకు మించిన భారంగా తయారయ్యాయి. మహంకాళి, శేఖరుడికి పదేళ్ళు వచ్చిన లగాయితు, ఇంటిపని అంతావాడి చేతనే చేయించేది. ఇంట్లోపని ముగిశాక బడికి వెళ్ళి శ్రద్ధగా చదువుకునేవాడు శేఖరుడు. వాడికి గ్రామంలో నేమున్న పైతరగతుల బడిలో చదివి, మంచి విద్యావంతుడు కావాలన్న కోరికఉండేది.

అయితే, మహంకాళి, శేఖరుడి పై చదువు మాటలకు అడ్డు చెప్పింది. ఆమె, శేఖరుడితో, "ఇప్పటికి చదివింది చాలు! నీ నాన్న ఏం జమీందారు కాదు. పొలం పనుల్లో పడి మట్టిపిసుక్కునే వాడికి ఈ పాటి చదువు కూడా అనవసరం!" అన్నది కోపంగా.

కానీ, గురుస్వామి ఆలోచనలు వేరు. అతడు, మహంకాళితో, "మనకున్నది వీడొక్కడే. వాణ్ణి బాగా చదివిద్దాం. పైచదువు మరి కొంత ఖర్చుతో కూడినవి కనక, అవసరపడితే ఒక అరెకరం పొలం అమ్ముదాం. వాడు చదివి తెలివిమంతుడై వ్యవసాయాన్ని మరింతగా వృద్ధిచేయగలడు," అన్నాడు.

ఆ మాటలకు మహంకాళి, గురుస్వామి మీద విరుచుకుపడి, "ఆరు నూరైనా ఒక్క అడుగు పొలం కూడా అమ్మడానికి వీలు లేదు!" అన్నది తీవ్రస్వరంతో.

ఇది జరిగిన రెండు రోజుల తర్వాత, పట్నం నుంచి ఒక వ్యక్తి గురుస్వామిని వెతుక్కుంటూ వచ్చి, ఒక సంచీని అతడి చేతికిచ్చి,

మాచిరాజు కామేశ్వరరావు

"అయ్యా, పిట్నంలో ధాన్యం వ్యాపారం చేసి కునే నీలకంఠంగారు, నన్ను పింపారు. ఆయన నను వీ రు ఎప్పుడో ఈ పిదివేల రూపా యలు సిహాయం చేశారట! ఇప్పుడాయన వ్యాపారం పూ ర్తి పిష్ట్వాలూ ఆరు కాయ లు గా వు ంచి స్థితిలోవున్నది. ఎటొచ్చీ ఆయన ఆరోగ్యం వూ త్రం ఏవ ంత బాగుడడంలేదు. వీ బు ణం తీర్చకుండా కాలం చేస్తానేమో అని ఆయన బెంగ!" అని నవు స్కా రించి వెళ్ళిపోయాడు.

గు రు స్వామి సింతోషంగా భార్య వు హిం కాళితో, "అను కోకుండా లక్ష్మీదేవి, వు న ఇంటి తలు పితట్టింది. ఈ డబ్బులో కొంత ఖర్చు చేసి శేఖరు డికి పేళ్ళదు వుశు చెప్పి స్తాను. పోలంలో కొంత అవు వలసీన అవసిరం లేదు," అన్నాడు.

ఆ వెంటనే వు హింకాళి గు రు స్వామి న ంచి డబ్బు సించీలాగేసి కుని, 'శేఖరు డి చదు వై చట్కు బండలూ! పేళ్ళారం ఏవూ పేద్దవు వు నవరాలి పేళ్ళి. ఈ డబ్బుతో చంద్రహారం కొను క్కుంటాను. సొయు ంత్రం పిట్టణంలోని నగల దు కాణానికి వెళదాం," అన్నది.

ఆ దాపిలనే మూడి ఇదంతా చూ స్తున్న శేఖరు డు తండ్రి దిగు లు పిడు తు న్నట్టు గవు నించి, అతడి చేయ్యి పిట్టుకుని, "పానీలే, నాన్నా! పీన్నవు వు చ్చట కాదనకు. నేను చదు మాకట్టిపేట్టి, పోలంపిను ల్లో నీతో పాటు మూటాను," అన్నాడు.

ఆ సొయు ంత్రం వు హింకాళి నగల దుకాణానికి వెళ్ళి, ఉన్న పిదివేలతో పాటు, మరి రెండు వేలు గురుస్వామి చేత ఖర్చు పేట్టించి చంద్రహారం కొను క్కున్నది.



బాడు గ బండిలో తిరు గు ప్రియా ణ వు య్యారు. ఆ సిరికి చీకటి పిడు తు న్నది. వాళ్ళ బండి కొంతదూరం వెళ్ళాక, వెనక నుంచి వచ్చిన గు ర్రబ్బండి ఒకటి వాళ్ళ బండిని దాటుకుని వేగంగా వెళ్ళింది. అలా వెళ్ళినప్పుడు గుర్రబ్బండి నుంచి ఏదో వస్తువు కిందపిడింది. దానిని వాళ్ళు గవు నించ కుండానో, వెనకనే బండి వస్తూన్నదన్న భయం తోనో హడావుడిగా వెళ్ళి పోయారు. గురు స్వామి దంపితు లు వస్తూన్న బండి అక్కడికి రాగానే, దారి పిక్కన పిడివున్నదాన్ని తీసి కు రవ్మని వు హింకాళి బండివాణ్ణి పిూవూ య్యు ంచింది.

బండిని ఆపీ బసివయ్య వెళ్ళిదాన్ని తెచ్చాడు. అది నును పిుపేలిన చిన్న కొయ్య పెట్టె. వాడు దాన్ని తెరిచి చూశాడు. పిల మిలా మెరుస్తూ బంగారు వడ్డాణం కని



పీంచగానే పిట్టరాని ఆనందంతో, "ఆహా!" అన్నాడు.

మహంకాళి వెంటనే వడ్డాణాన్ని తీసుకుని, "పట్టణం ప్రయాణానికి బండి కట్టించింది నేను. ఆ పెట్టెను తెమ్మని మిమ్మల్ని పంపించిందీ నేను. అందువల్ల వడ్డాణం నాదే," అన్నది.

బసవయ్య పెద్దగా అరుస్తూ, "గుర్రబ్బండి నుంచి అది కింద పడటం నేనూ చూశాను. దాన్ని తెచ్చిందీ నేను," అంటూ తగాదా ప్రారంభించాడు.

గురుస్వామి భార్యతో కాస్త కఠినంగా, "కాళీ, నీది మరీ అన్యాయం," అన్నాడు.

మహంకాళి కోపంగా అతడికేసి చూసి, బసవయ్యతో, "కావాలంటే మాట్లాడిన దానికి అదనంగా బండి బాడుగ వంద రూపాయలిస్తాను, తీసుకో. ఇక మాట్లాడవద్దు," అన్నది నిష్కర్షగా.

బసవయ్య మరి మాట్లాడలేక ఏదో మనసులో గొణుక్కుంటూ మండిపోయాడు.

మర్నాడు తెల్లవారాక, శేఖరుడు బండి బసవయ్య ద్వారా పట్టణం నుంచి తిరుగు ప్రయాణంలో జరిగినదంతా విని, "ఆ వడ్డాణాన్ని పోగొట్టుకున్న వాళ్ళు చాలా బాధపడి ఉంటారు. దానిని గ్రామాధికారికి అప్పగించడమే న్యాయం. కాబట్టి నువ్వా సంగతి గ్రామాధికారికి చెప్పు," అన్నాడు.

"అలా చేస్తే నాకేం వస్తుంది? నాకు దొంగతనం అంటగట్టవచ్చు. పైగా, అది జమీందారీకి చెందిన గుర్రబ్బండీ. ఆ నగపోయినంత మాత్రాన వాళ్ళకు మునిగిపోయేదేం లేదు. చేతనైతే మీ పిన్నమ్మ నుంచి ఆ నగను నేను రాబట్టే మార్గం చెప్పు," అన్నాడు బసవయ్య.

"పరుల సొమ్ము ఆశించడం తప్పు. లాభనష్టాలు చూడకుండా ఎవరి సొమ్ము వారికి అప్పగించాలి. ఆ వెళ్ళిన బండి జమీందారీకి చెందినదంటున్నావు గనక, సరాసరి జమీందారుకే చెప్పుకో. అదే నీకు మంచిది. లేకుంటే చిక్కుల్లో పడతావు" అన్నాడు శేఖరుడు.

"వద్దు నాయనా. నాకెందుకో భయంగా ఉంది. పెద్దవాళ్ళతో వ్యవహారం కొరివితో తలగోక్కోవడమే అవుతుంది," అంటూ వెళ్ళిపోయాడు బసవయ్య.

వారం రోజులు గడిచాక మహంకాళి చంద్రహారం, వడ్డాణం ధరించి తన పెద్దమ్మ మనవరాలి పెళ్ళికి వెళ్ళింది. దాన్ని చూసిన వాళ్ళందరూ, వడ్డాణం అందాన్ని తెగమెచ్చుకుని, మహంకాళితో, "వడ్డాణం పనితనం, ఏ జమీందారు కుటుంబాలవాళ్ళో చేయించుకునేలా ఉంది!" అంటూ మెచ్చుకున్నారు.

ఆ వు ధ్యాహ్నం పేళ్ళికొచ్చిన వాళ్ళందర్రూ, భోజనాలకు కూర్చోబోత్రూ ండగా, రాచప్తై డి జవీు దార్ర నౌకర్ల హిడావిడిగా అక్కడికి వచ్చి, ''జవీు ందార్ర గారి దేవిడీ భోషాణం పిగల కొట్టి, నగలన్నీ కొల్లగొట్టుకు పార్రు న దొంగల్రు కొందర్ర, ఇక్కడ్ర న్నట్ట్రు తెలిసింది. ఎక్కడ వాళ్ళ్ర?'' అంటూ అందర్నీ పిరీ´గా చూ డ సాగార్ర.


ఆ సివు య్ర ంలో నౌకరొకడ్ర, వు హిళకాళి ధరించిన వడ్డాణం కేసీ చూ సీ, ''ఔరా, ఏవు న్న ధైర్యం! దొంగిలించిన రాణివు ్మగారి వడ్డాణం పిట్టపిగలే పేట్టుకుని పిదివు ందిలో తిర్ర గ్ర త్రూ న్న ఈవిడ దొంగలకే రాణీయ్రూ ఏం?'' అన్నాడ్ర.

ఆ వు ర్ర ´ణం నౌకర్ల ఆరాతీసీ వు హిం కాళిని దొంగ అంటూ పిట్టుకుని, ఆవిడతో పాట్ర గ్ర ర్ర స్వావ్రి ని కూడా జవీు ందార్ర దివాణానికి తీస్ర కుపోయ్రూ ర్ర.

తన తండ్రీ, పీన్నవ్రూ ్మ చిక్కుల్లో పిడ్డారన్న విషయ్ర ం తెలియ్ర గానేశేఖర్ర డ్ర, బసివయ్ర ్యన్ర కల్ర స్ర కుని అతనికి వచ్చిన భయ్ర వ్రే వీ్ర లేదని నచ్చ చెప్పి, అతన్ని వెంట బెట్టుకుని జవీు ందార్ర దగ్గరికి వెళ్ళాడు.

ఆ సివు య్రూ నికే జవీు ందార్ర వు హిం కాళినీ, గ్ర ర్ర స్వావ్రి నీ దొంగలని అన్ర వ్రూ నించి చెరసాలలో వేస్ర ంచాడ్ర.

శేఖర్ర డ్రూ, బసివయ్ర ్యల ద్వారా దొంగతనం జరిగిన రోజు సాయ్ర ంకాలం జరిగిన సింగతి విన్న జవీు ందార్ర బసివయ్ర ్యన్ర, ''గ్ర ౖర బ్బండి జమీందారీకి చెందినదంటున్నావు. అది ఎటునుంచి ఎటు వెళ్ళింది?'' అని అడిగాడ్ర.



"రాచమై దివ్రంచి రావ్రమరుకేసి వెళ్ళింది," అన్నాడు బసివయ్య.

"బండి తోలేవాడు ఎలా ఉన్నాడో చెప్ప గలవా?" అని అడిగాడు జమీందారు.

"వుఖం సిరిగ్గా కనిపించలేదు. గుబురు గడ్డంతో, ఎర్రటి తలపాగా ధరించి ఉండడం మాత్రం చూశాను," అన్నాడు బసివయ్య.

జమీందారు పీసింధువ్వాతూ తలపింకించి, "గుర్రబ్బండీ చలవుయ్యను లాక్కు రండి," అన్నాడు నౌకర్లతో.

కొంతసేపటికి అక్కడికి వచ్చిన చలవుయ్య, జమీందారు పాదాలపైబడి, "వుంచండి ప్రభూ! పిల్లాపాపలు కలవాణ్ణి. దురాశకు లోనై రామభూపతి మాటలు విని, దేవిడీలో దొంగిలించిన నగలతో అయ్యన్న రావు వరం చేర్చాను," అన్నాడు.

ఆ తరవాత జరిగిన విచారణలో జమీందారు బావమరది రావుభూపతి, దేవిడీలో దొంగిలించిన వడ్డాణంతప్ప మిగిలిన నగలను పట్నంలోని నగలవ్యాపారి వరహాలశెట్టికి అవ్మిన సింగతి బయటపడింది.

"ఇన్నాళ్ళు అప్రయోజకుడు మాత్రమే అనుకున్న రావుభూపతి దుర్వ్యసనాలకు లోనై, ఇప్పుడు దొంగతనానికి కూడా పాల్ప డ్డాడన్న మాట. ఇక వుంచకూడదు. వెంటనే వాణ్ణి చెరసాలలో బంధించండి," అని ఆజ్ఞాపించాడు జమీందారు.

ఆ తరవాత ఆయన చెరసాలలోని మహంకాళినీ, గుర్రస్వామినీ విడిపించి, 'మీ కొడుకు మంచితనం కారణంగా మిమ్మల్ని వుంచి వదులుతున్నాను. స్త్రీలకు నగలపట్ల వ్యామోహం సహజమే కాని, అది మితిమించి పోకూడదు. ఇకమీదటనైనా జాగ్రత్తగా మసలుకో," అని మహంకాళిని హెచ్చరించాడు.

మహంకాళి సిరేనంటూ లెంపలు వేసుకున్నది.

పసివాడైన శేఖరుడి నిజాయితీకీ, కుశాగ్ర బుద్ధికీ సింతసించిన జమీందారు, చదువు మా పిట్ల ఆసిక్తిమన్న అలాంటివాడు పైచదువు మూ చదివితే మరింత వద్ధిలోకి వస్తాడని భావించి, వాణ్ణి ఉచితవిద్య, భోజన సదుపాయాలు గల బడిలో చేర్పించే ఏర్పాటు చేశాడు.

గురుస్వామి కృతజ్ఞతతో జమీందారుకు నమస్కరించి, భార్యా కొడుకులతో కలిసి, కొడుకును చదివించాలన్న కోరిక తీరినందుకు సంతోషంగా ఇంటికి బయలుదేరాడు.





భల్లూక మాంత్రికుడు

8


[రాజు దుర్ముఖుడు, తన వెంటబడిన తలారిభల్లూకం నుంచి పారిపోతూ, రాక్షసుడు ఉగ్రదండుడు కంటబడగానే, భయంకొద్దీ మూర్ఛపోయాడు. ఉగ్రదండుడు అతడి మూర్ఛపోగొట్టేందుకు, అంగరక్షకుణ్ణి వాగు నుంచి నీళ్ళు తెమ్మన్నాడు. వాగు దగ్గరవున్న మొండి తొండపుటేనుగు, వాణ్ణి చూసి రెచ్చిపోయి ఘీంకరిస్తూ అమిత వేగంతో వాడికేసి పరిగెత్తి రాసాగింది. తరవాత-]

రాక్షసుడు ఉగ్రదండుడు, తనను సమీపిస్తున్న ఏనుగు కేసి ఓసారి చూసి, తలారి భల్లూకుడితో, "ఈ తొండు తెగిన ఏనుగు, నీ వాహనమా? దీని వాలకం చూస్తే, ఒట్టి అడవి ఏనుగులా ఉన్నది," అన్నాడు.

"అవును, అడవి ఏనుగే! అరణ్యంలో నా దారిని అడ్డగించబోతే, గండ్రగొడ్డలితో తొండం మీద కొట్టి, పైనెక్కి కూర్చుని, చెవులు మెలి పెడుతూ ఇక్కడికి తీసుకువచ్చాను," అన్నాడు తలారిభల్లూకుడు.

అంతలో ఏనుగు వాళ్ళ దాపులకు వచ్చేసింది. అది చూసి దొంగనాగవుల్లా, అతడి ఇద్దరు అనుచరులూ గుహకేసి పరిగెత్తారు. అప్పటివరకూ మూర్ఛలో ఉన్న రాజు దుర్ముఖుడు తక్కున లేచి నిలబడి, బాణంలా చెట్లచాటుకు దూసుకుపోయాడు. అంగరక్షకుడు కీచుమంటూ అరిచి, ఉగ్రదండుడి వెనక్కుపోయి నిలబడ్డాడు.

ఉగ్రదండుడు రాతిగద పైకెత్తి, "ఒరే, ఇంతకుముందు నువ్వు, నాకు అంగర-



కుణ్ణన్నామాఇప్పిథ్రు నేనే, నీకు అంగరకుణ్ణన్న వూ ట! ఛీ, పీరికివెధవా!'' అని, వీ దికి షప్పిన్న ఏన్రు గ్రు దారి న్రు ంచి పిక్కకు తప్పికున్నాథ్రు.

తలారిభల్లూ కం గంఁడగొడ్డలి తిప్పితూ, ఏన్రు గ్రు కు అడ్డంగా పౌ్లు, ''అగ్రు! నేనెవర్నో గ్రు ర్తించలేదా? తలారి భల్లూ కుణ్ణి. న్రు వ్వూ, నా వాహినానివి,'' అన్నాథ్రు.

తలారిభల్లూ కం వూ ట వ్రు గించే లోపిలే, ఏనుగు వాణ్ణి తొండంతో పట్టి పైకెత్తి, దూరంగా విసిరబోఁ్లు ంది. కాని, అంతలో రా సి్ర థ్రు ఉగ్రదండుడు పైకెగిరి, ఏనుగు చెవినొకదానిని వడిసీ పిట్ను కుని, రాతి గదతో దాని డొక్కల్లో గట్టిగా ఒక పోటు పొడిచాథ్రు. ఆ దెబ్బకు ఏన్రు గ్రు, తలారిభల్లూ కుణ్ణి కిందికి జార్చి, దభీ వ్రు ంటూ నేలవీ ద పిడిపౌ్లు ంది. ఉగ్ర దండుడు మెరుపులా పోయి, దాని ముందు కాళ్ళు రెండూ కలిపి పట్టుకుని పైకెత్తుతూ,


''ఒరే, అంగరక్షకా! వెంటనే పోయి, అడవి చెట్ల తీగలు లాక్కురా, దీన్ని కాళ్ళు కట్టి వేయూ లి,'' అన్నాథ్రు.

అంగర కుథ్రు చెట్లల్లోకి పరిగెత్తాడు. తలారిభల్లూకుడు దిమ్మెరపోయిన వాడిలా కళ్ళు వ్రూ సీ తెర్రు స్తూ, ''ఉగ్రదండ రా సా! నా వ్రు ంత్రమిూగంఁడగొడ్డలి శక్తికన్న, నీ దేహి బలవ్రే వి్ర న్నలా మన్నది. నన్న్రు ప్రాణాపాయ్రు ం నుంచి కాపాడావు, మెచ్చాను. ఏం కావాలో కోర్రు కో, ఇస్తాన్రు!'' అన్నాథ్రు.

ఉగ్రదంథ్రు థ్రు, తలారిభల్లూ కుడి కేసీ చిర్రు నవ్వుతో చూ సీ, ''నేను కోర్రు కోవలసీ నదేమైనా వుంటే, అది నీ గురువైన భల్లూక వూ ంత్రికుడి న్రు ంచి! ప్రస్తుతానికి, ఈ రెచ్చి పౌ్లు న ఏన్రు గ్రు వ్రు ళ్ళీ లేచి గొడవ చేయ్రు కుండా, కాస్త నాతోపాటు దీని కాళ్ళు బిగించి పిట్నుకో,'' అన్నాథ్రు.

తలారిభల్లూ కుథ్రు, ఉగ్రదంథ్రు డి కేసీ చ్రు రచ్రు ర చూ స్తూ, ''ఈ నా చచ్చ్రు వాహినం కాళ్ళు, నేను పిట్నుకోవటవ్రూ? అంతకన్న అవవ్రూ నం కద్దూ? ఇద్రు గో, ఈ ణానే నా వ్రు ంత్రమిూగంఁడగొడ్డలితో, దీని తల న్రూ ర్రు వ్రక్కలు చేయ్రు బోత్రు న్నాన్రు,'' అంటూ గంఁడ గొడ్డలి ఎత్తాథ్రు.

''ఒరే, బాబూ, కాస్తిఅగ్రు! ఇంత కాలంగా తలారిగా బతికినవాడివి, ఇన్ని ఊకదంపిుడు వూ టలు ఎప్పిథ్రు నేర్చావు? ఈ ఏన్రు గ్రు న్రు చంపిటం జరిగితే, ఆ తరవాత నీమాటచ్చిన పిని సాధించ్రు కుని, నీ య్రు జవూ ని భల్లూ క వూ ంత్రికుడి దగ్గరకు ఎలా పోగలవు? ఆలో చించావా?'' అని అడిగాథ్రు ఉగ్రదంథ్రు థ్రు.



తాను వచ్చిన పని ఉగ్రదండు ఢు గు ర్తు చేయు గానే తలారిభల్లూ కుఢు ఎగిరి ఒక్క గంతు వేసి, "ఔనౌను, ఆ దు ష్టు ఢు దు ర్ముఖ రాజెక్కడ? ఈ ´ణం వరకూ వాడిక్కడ వ్యూ ర్చలో, నేలకరిచి మ్నాఢు గదా?" అని దిక్కులు చూ డసాగాఢు.

కిందపడిన ఏను గు ఉగ్రదంఢు డి పిట్ట ను ంచి బయు టపడేంధు కు వు ంకరిస్తూ, నానా గొడవా చేయు సాగింది. ఉగ్రదంఢు ఢు దాని కాళ్ళు వదలక, తానూ పేద్దగా హుంకరిస్తూ, "ఒరే, అంగర´కా, ఎక్కడ చచ్చావు? ఇంత ఆలస్యెవూ?" అంటూ కేకపేట్టాఢు.

"ఉగ్రదండయ్యా, ఇదెవచ్చె!" అంటూ దొంగనాగవు ల్లూ, అతడి ఇద్దరు అను చరు లూ పెద్దమోకు తీసుకుని అక్కడికి వచ్చారు.

ఉగ్రదంఢు ఢు, వాళ్ళకు ఏను గు కాళ్ళను మోకుతోబిగించి కట్టమని చెప్పి, "ఆహా, వీు రా నిజమైన దొంగలు! ఎప్పటికి ఎలాంటి వస్తుమాఅవసరం కలు గు తు ందో అని, అన్నీ వు ంఢు గానే జాగర్తపిరిచారు," అన్నాఢు.

నాగవు ల్లు ఏను గు కాళ్ళకు తాఢు బిగిస్తూ, "ఉగ్రదండయ్యా, వేు ం అరణ్య జీవులం గదా! మీరిక్కణ్ణించి వెళ్ళేప్పుడు, మా కోర్కె ఒకటి తీర్చాలి," అన్నాఢు.


"ఓ, తప్పక తీరు స్తాను. ఈ తలారి భల్లూకుడి చేత, వీు వు గ్గురి తలలూ నరికించవు నేదే గదా, వీు రు కోరేది?" అన్నాఢు ఉగ్రదంఢు ఢు.

నాగమల్లు నిలువెల్లావణికిపోతూ, ఏదో అనబోయేంతలో తలారి భల్లూకుడు, "దిరిశె నవన, భైరవా!" అంటూ భీకరంగా ఒక కేక వేసి, గండ్రగొడ్డలి పైకెత్తి, "ఒరే, దారిదోపిడి వెధవల్లారా, ఆ దుర్ముఖ రాజెక్కడ? వాణ్ణి ఎక్కడ దాచారు? త´ణం చెప్పకపోయారో, వీు తలలు పీకెకు బెత్తేఢు కిందివరకూ తెగ నరు కుతాను," అన్నాఢు.

దొంగ నాగవు ల్లు గడగడలాఢు తూ, "భల్లూకయ్యా, తల సొంతం తెగిపోయ్యే ప్పుఢు, అది పీకెకు బెత్తేఢు పైగా అయి నా లేక కిందుగా అయినా ఒకటే! ఆ దుర్జయశెట్టి నని బొంకే దు ర్ముఖరాజు వ్యూ ర్చపొల్లు, ఈ ప్రాంతాలనే ఎక్కడో మ్నాఢు గదా?" అన్నాఢు.

"అదే నేనూ అడిగేది! వాడిప్పుఢు ఏవు య్యాఢు? వాడితల తీసి కుపాకపాతే ఆ భల్లూకవూ ంత్రికుఢు నా తల తీుస్తాఢు," అన్నాఢు తలారిభల్లూకుఢు.

ఆ సిరికి నాగవు ల్లు అను చరు లిద్దరూ ఏను గు వు ంఢు కాళ్ళను తాఢు తో గట్టిగా బిగించారు.



అది వెనక కాళ్ళను జాడిస్తూ, లేచేందు కు నానా హైరానా పడసాగింది. అప్పుడు అక్కడికి అంగరక్షకుడు పొడవాటి అడవి తీగలను భుజాన వేసు కుని వచ్చాడు.

రాకుమారుడు ఉగ్రదండుడు, ఆ తీగలతో ఏనుగు వెనక కాళ్ళను కూడా బంధించమని నాగమల్లు అనుచరులతో చెప్పి, అంగరక్షకుడితో, "ఒరే, అంగరక్షకా! ఏమిటలా, నేల చూపులు చూస్తున్నావు? ఏదో రహస్యం దాచాలని ప్రయత్నిస్తున్నావా ఏమిటి? చెట్ల చాటుకు పారిపోయిన ఆ దుర్ముఖరాజును ఎక్కడైనా దాచి వచ్చావా ఏం?" అన్నాడు.

ఆ ప్రశ్నతో అంగరక్షకుడు ఉలిక్కిపడి, "దండము హారాజా, నేనిప్పుడు ఆ రాజుకు కాదు; తమకు గదా అంగరక్షకుణ్ణి?" అన్నాడు. తలారి భల్లూకుడు రెండడుగులు ముందుకు వేసి, పిళ్ళ కొరుకుతూ, అంగరక్షకుడితో, "ఒరే, ఆ దుర్ముఖుడు ఎక్కడ దాగివున్నదీ, నీకు తెలుసు. నీ దొంగచూపులే అందుకు సాక్ష్యం. నిజం చెబుతావా, తల నరకమంటావా?" అంటూ గండ్రగొడ్డలి పైకెత్తాడు.

అంగరక్షకుడు కీచు మంటూ అరుస్తూ పోయి, ఉగ్రదండుడి చాటుగా నిలబడి, "దండము హారాజా, మీ అంగరక్షకుణ్ణి రక్షించుకోవలసినవారు, మీరే!" అన్నాడు.

ఉగ్రదండుడు, వాడి మెడ పట్టుకుని ముందుకు లాగి, "ఒరే, ఆ దుష్టరాజు ఎక్కడ దాగివున్నదీ నిజం చెప్పకపోతే, నీ శరీరాంగాల్లో తలను కాపాడటం మాత్రం నా తరంకాదు. అడవి తీగలు తెచ్చేందుకు వెళ్ళినప్పుడు, పారిపోతున్న ఆ రాజు నీ కంటబడ్డాడు. అతడితో ఏవో మంతనాలాడి ఇక్కడికి వచ్చావు అవునా? జరిగిందేమిటో చెప్పకపోయావో నిన్ను, ఈ ఏనుగు తొండానికి అందిస్తాను," అంటూ అంగరక్షకుణ్ణి, కిందపడివున్న ఏనుగు కేసి లాగాడు.

అంగరక్షకుడు లబోదిబోమంటూ చేతులు రెండూ పైకెత్తి, "దండము హారాజా, శరణు! శరణు! ఆ రాజు నాకు అర్ధరాజ్యం ఆశపెట్టాడు. ఎలాగో మీ అందరి కళ్ళూ కప్పివస్తే, ఇద్దరం కలిసి ఉదయగిరిపట్టణం చేరదామన్నాడు. ఆ తరవాత నన్ను అర్ధరాజ్యానికి పట్టాభిషిక్తుణ్ణి చేస్తాడట!" అన్నాడు.

"ఆ మాటలు నమ్మానమ్మావన్న మాట!" అంటూ రాకుమారుడు ఉగ్రదండుడు పెద్దగా నవ్వి, "ఒరే, అంగరక్షకా! నువ్వు మనిషివై మాడీ, మనిషి మాటలు నమ్మటం నాకు ఆశ్చర్యంగా మాది. ఆ పట్టణం చేరాక జరిగేది రాజ్యా

భిషేకం కాదు; పట్టణం మధ్య, మండుటెం డలో నిలు మణా కొరత, తెలిసిందా?" అన్నాడు.


"అంతే అయ్యు ంటు ంది, దండవు హా రాజా! నేనిక ఎక్కడికీ పోను. తమవెంటే అంగ ర˘కుడు గా వు గిలిన ఆయ్యు ర్దాయ వు ంతా గడిపుస్తాన," అంటూ అంగర˘కుడు వగర్చ సాగాడు.

అప్పటివరకూ ఈ జరిగినదంతా తలా డిస్తూ చూ స్తున్న తలారిభల్లూకుడు, "జ్య భల్లూకవూ ంత్రికా!" అంటూ అరణ్యం దద్ద రిల్లేలా ఒక కేక పెట్టి, "ఇక ఈ చచ్చు కబు ర్లన్నీ కట్టిపెట్టండి. నే వచ్చినపనేవు టి?వీ వీధి భాగవతం వు చ్చట్లేవు టి? భల్లూకవు హా వూ ంత్రికుణ్ణి అవవూ నించిన రాజు దు ర్మ ఖు ణ్ణి వెంటనే తెచ్చి, నా వు ందు పెట్టాలి. అలా చేయ్య కపోయూ రో, వీ అందరి తలలూ వరసిగా నరికి, ఈ అడవి తీగలకు గు చ్చి, మెడలోవేసుకుంటాను," అన్నాడు.

ఆ వూ టలకు రా˘సు డు ఉగ్రదంష్ట్రు డు కోపం తెచ్చుకుని, "తలారి భల్లుకా! నీకు ఒంటరిగా ఇందరి తలలు నరికే శక్తి మున్న దంటావా?" అని అడిగాడు.

తలారి భల్లూకుడు నిప్పులు చెరిగే కళ్ళతో అతడికేసి చూస్తూ, గండ్రగొడ్డలి పైకెత్తి, "ఈ గొడ్డలి భల్లూక వు హావూ ంత్రికుడి వరప్రసా దితం. దీని ధాటికి ఎదు రు లేదు. ఏదీ, నీ రాతిగదతో దెబ్బ కాచుకోగలమేమో చూడు!" అంటూ ఉగ్రదంష్ట్రు డి కేసీ ఒకదు గు వేశాడు.

రాక్షసుడు ఉగ్రదండుడు రెండడుగులు వెనక్కువేసి, "తలారి భల్లూకా, శాంతించు! వు నిద్దరం ఒకళ్ళనొకళ్ళం చంపుకోవటం,



ఇక్కడ చేరిన సిన్నకార్ర దు ష్టు లకు వే లమా తుందని, లోగడే ఒకసారి చెప్పాననుకుం టాను," అన్నాడు.

"అది సరే, రాజు దు ర్మ ఖు డి తల వూ టే మిటి? అది వెంట లేకుండా నేను, భల్లూక మహామాంత్రికుడి దగ్గరకు ఎలా వెళ్ళటం? ఏమని చెప్పటం?" అన్నాడు తలారి భల్లూ కుడు.

"ఆ రాజు కోసం అందరం కలిసీ, ఈ చు ట్టుపక్కల అరణ్యవు ంతా గాలిద్దాం. రాజ ప్రాసాదాల్లో, పై లవనాల్లో తిరిగే ఆ వు చ్చు వెధవ, ఈ భయ ంకరారణ్యంలో ఒంటరిగా ఎక్కడికీ పోలేడు," అన్నాడు రా˘సు డు ఉగ్ర దంష్ట్రు డు.

అందరూ కలిసి దు ర్మ ఖు డు పారిపోయి నవైపుకు బయలుదేరబోతున్నంతలో దూరా న్నుంచి, ఒక చావుకేకా, ఆ వెంటనే, "ఒరే,

తొందరగా బాణం కొట్టు. నేను ఉదయగిరి రాజును! అర్ధరాజ్యం నీకిస్తాను," అన్న మాటలూ వినిపించినై.

ఆ గొంతు రాజు దుర్ముఖుడిది! అంగరకుడు కోపంగా అటుకేసి పరిగెత్తుతూ, "నాకిస్తానన్న అర్ధరాజ్యాన్ని రాజు మరెవడికో ధారపోస్తున్నట్టున్నది; నేను సహించను!" అంటూ కేకపెట్టాడు.

అంగరకుడు వెళ్ళేసరికి, రాజు దుర్ముఖుడు ఒక పెద్ద చెట్టుకు ఏటవాలుగా వున్న కొమ్మచివరకు పాకిపోతున్నాడు. అతడికి కొంచెం ఎడంగా చిరుతపులి ఒకటి, కోరలు చాచి, చిన్నగా అరుస్తూ ముందుకుపోతున్నది. చెట్టుకింద ఒక ఆటవికుడు బాణం ఎక్కుపెట్టి నిలబడివున్నాడు.

అంగరకుణ్ణి చూస్తూనే రాజు దుర్ముఖుడు పెద్దగా మూలిగి, "ఒరే, అంగరకా! అలా చూస్తావేం? ఈ పులి నన్ను నోటపెట్టకముందే బాణం కొట్టి చంపు. ఆటవిక మందమతి వెధవ నుంచి విల్లంబులు లాక్కో," అన్నాడు.

ఆ మాటలకు అంగరకుడు ఏమాత్రం తొణక్కుండా, "మహారాజా! చిరుతపులిని చంపితే అర్ధరాజ్యం ఇస్తానని కేక పెట్టింది, మీరేనా?" అని అడిగాడు.

"అవును, నేనే! మీదికి దూకకముందే పులిని బాణంతో కొట్టు," అని దుర్ముఖుడు కీచుమంటూ అరిచాడు.

"మా ఇద్దరికీ రాజ్యాన్ని చెరి సగం పంచేస్తే, ఇక మీకు మిగిలేదేమిటి, మహారాజా?" అన్నాడు అంగరకుడు.


"ప్రాణాలురా! నిండు ప్రాణాలు!" అంటూ రాజు పెద్దగా అరిచాడు.

ఆటవికుడు దుర్ముఖుడికేసి, తన పక్కనే నిలబడిన అంగరకుడికేసి అమాయకంగా ఓమారు చూసి, "నాకు రాజ్యాలూ వద్దు, అర్ధరాజ్యాలూ వద్దు, ఐదు వరహాలిస్తే చాలు!" అంటూ చిరుతపులి, దుర్ముఖుడి మీదికి దూకబోతున్నంతలో, గురిగా దానికేసి బాణం కొట్టాడు.

బాణం వచ్చి డొక్కలో తగలగానే గర్జిస్తూ చిరుతపులీ, దాని పంజాదెబ్బకు కొమ్మపట్టు విడిచిన రాజు దుర్ముఖుడూ కలిసికట్టుగా, పైనుంచి వేగంతో కిందికివచ్చి దభీమంటూ పడ్డారు.

– (ఇంకావుంది)





స్వార్థంలో పరోపకారం!

పట్టు వదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్ళి, చెట్టుపై నుంచి శవాన్నిదించి భు జాన వేసు కుని, ఎప్పటిలాగే వక్షనంగా శ్మశానంకేసీ నడవ సాగాడు . అప్పుడు శవంలోని బేతాళు డు , ''రాజా, అర్ధరాత్రివేళ భీతి గొలిపు ఈ శ్మశానంలో, ప్రతి ఒక్కసారీ కార్యభంగం కలు గు తు న్నా, వు రింత పట్టుదలతో కార్యసాధనకై నువ్వు కనబరుస్తున్న దీక్ష మెచ్చదగిందే. కానీ, ఇంత పిట్టుదలా, ఓర్పూ నీ స్వార్థం కోసివూ లేక పిరోపికారాన్ని ఆశించా అన్న శంక కలు గు తు న్నది. కొన్ని కొన్ని సందర్భాలు ఏది స్వార్థమో, ఏది పరోపికారవో విడదీయు రానంత క్లిష్టంగా మూడడంకద్న. ఇందు కు ఉదాహిర ణగా, నీకు శివయ్య అనే వాడి కథ



చెబు తాను , శ్రవు తెలియు కుండా, విను ,''
అంటూ ఇలా చెప్పసాగాడు:

కొండాపురం అనే పేద్ద ఊళ్ళో రంగన్న అనే
కుటుంబీకుడు మాడేవాడు . అతడికి ఇద్దరు
కొడు కులు . పేద్దవాడు సావు య్య, తండ్రి
అడు గు జాడల్లోనే నడు స్తూ, ఊరికి ఉపికా
రిగాబరు బడ్డాడు . చిన్నవాడు శివయ్య స్వార్థ
పిరు డు . రంగన్న, శివయ్యకు వు ంచి బు ద్ధు
లు నేర్పాలని ఎంతో ప్రియు త్నించాడు . కానీ
ప్రయోజనం లేకపోయింది. తనకు అవసాన
దశ వచ్చాక, ఆయు న శివయ్యను దగ్గరకు
పీలిచి, ''నాయు నా! ఈ ఊళ్ళో అంతా వు ంచి
వాళ్ళు. ఇక్కడ నీకు పోసిగదు . నీ జీవితం
సు ఖంగా వెళ్ళిపోవాలంటే, సిపీ పారణ్య
వు ధ్యంలో రక్కసీ కొండవున్నది. ఆ కొండ
ఎక్కితే వు ధ్యలో పాతాళ గు హికనబడు తు ంది.
ఆ గు హిలో అనంతు డనే సాధు మాటూటు
న్నాడు . ఆయు న్ను కలు సు కో. నీకు వే లు
జరుగుతుంది,'' అని చెప్పి కన్నుమూశాడు.

ఆస్తీనంతా తన అన్న సావు య్యకు కట్ట
బెట్టడం కోసిం, ఆయు న అలా అన్నాడని
శివయ్య అను కున్నాడు . అయితే, తండ్రికి
వు ంచితనం తప్పి వేరే ఆస్తీలేదని, ఆయు న
పొయ్యే దాకా అతడికి తెలియు లేదు .

సావు య్య, తమ్ము డితో, ''నాతో పాటే
మాడు . నీకు తిండికిలోటు లేకుండా నేను
చూ సు కుంటాను ,'' అన్నాడు .

ఈ ఏర్పాటు బాగానే మున్నదని శివయ్య
అను కున్నాడు . కానీ కొన్నాళ్ళు గడిచేసిరికి
ఊరంతా, తమ్ము ణ్ణి కూడా పోషీస్తున్నాడని
సోమయ్యను మెచ్చుకుని, శివయ్యను కించ
పిరచసాగారు . ''న మ్మూడవు ంటే, నేను న్నాను .
అందు కు జనం నిన్ను తప్పి పిట్టకుండా,
నన్ను చిన్న బు చ్చుతారేం?'' అని ఒక రోజున
శివయ్య, అన్నను నిలదీశాడు .

అందు కు సావు య్య నవ్వి, ''నీవల్ల ఎవరికీ
ఏ సాయమూలేదు. నిన్నూ అంతా మెచ్చు
కోవాలంటే, ను వ్వు నాదారినే వు ంచిగా నడ
వాలి,'' అన్నాడు .


''వు ంచితనంతో నాన్నగానీ, న మ్మగానీ ఏం
సాధించారు ? ఒక్కపేసా ఆస్తీ కూడబెట్టలేని
వు ంచితనంతో నాకేం పిని? నాకు జీవితంలో
తొందరగా పేక్తి రావాలని, కోరికగామాది.
అలాంటి ఉపాయమేదైనా తెలిస్తే చెప్పు,''
అన్నాడు శివయ్య.

''ఆస్తీ కూడ బెట్టాలంటే వ్యాపార ద'త
మాడాలి. వ్యవసాయు ంలోనో, లలితకళల్లోనో
ప్రావీణ్యవు ండాలి. అవేవీ నాకు తెలియు మా

నువ్వే స్వయంగా ధనసంపాదనకు మార్గాలు అన్వేషించు," అన్నాడు సామయ్య.

డబ్బు సంపాదించాలన్న కోరికఉన్నా, సంపాదించే మార్గం ఒక్కటీ తెలియదు అతడికి. అందుకని తండ్రి చెప్పినట్లుగా సివీ పారణ్యానికి వెళ్ళి, రక్కసికొండలో పాతాళ గుహలోఉన్న అనంతుణ్ణి కలుసుకున్నాడు శివయ్య.

ఆయనకు గెడ్డాలూ, మీసాలూ గుబురుగా పెరిగిఉన్నాయి. ముఖంలో తేజస్సు ఉట్టిపడుతున్న ఆయనకు, శివయ్య అప్రయత్నంగా నమస్కరించి, "స్వామీ! నా తండ్రి పంపగా ఇక్కడికి వచ్చాను. అనంతుడంటే తమరేనని భావిస్తున్నాను," అన్నాడు.




అనంతుడు, అతడి వివరాలు అడిగి తెలుసుకుని, "నేనే అనంతుణ్ణి! నీమాత్వరగా సంపన్నుడివయ్యేందుకు సాయపడగలను. కానీ, ఆ సాయంవల్ల నీకూ, నాకూ కూడా ఇబ్బందులున్నాయి," అంటూ తన గురించి వివరాలు చెప్పాడు:

అనంతుడు, శివయ్య తండ్రి రంగన్న ఒకే ఊళ్ళో పుట్టి పెరిగారు. పరోపకారమే రంగన్న ఆశయం. ఆశ అన్నది ఏకోశానా లేదు. అనంతుడిలో ఆశ కాస్త ఎక్కువగా ఉండేది.

ఒకసారి అనంతుడు, రంగన్న పొరుగూరు వెళుతూంటే, దారి పక్కన పడిఉన్న ఒక సాధు మహాత్ముడు కనిపించాడు. అతడి కాలి మీద చిన్న గాయంలాంటిది ఉన్నది. మన మానాన మనం పోదామన్న అనంతుడి మాట కాదని రంగన్న, చుట్టుపక్కల ఏవో ఆకులు వెతికి తెచ్చి, వాటి పసరును సాధువు గాయం మీద పిండాడు. ఆ వెంటనే సాధువు లేచి కూర్చుని, రంగన్న భుజం తట్టి, "నాయనా! నావద్ద మహిమ గల తాయెత్తున్నది. అది ఎవరి దగ్గర ఉంటే వారికి, ఏపని తలపెట్టినా కలిసివచ్చి జయం కలుగుతుంది. నేను సాధువును. ఆ తాయెత్తుతో నాకేంపని? దాన్ని ఎవరైనా యోగ్యుడికివ్వాలనే, నే నిక్కడ నాటకమాడాను తప్ప; నన్నే పామూ కాటు వెయ్యలేదు. ఆ తాయెత్తును తీసుకుని జీవితంలో సుఖపడు!" అంటూ అతడి చేతికి తాయెత్తునిచ్చాడు.

రంగన్న చేతులు మోడ్చి, "స్వామీ! నేను సాధువును కాదుగానీ, నాకూ ఈ తాయెత్తుతో పనిలేదు. అవసరానికి మించిన డబ్బు దుఃఖం కలిగిస్తుందని, నా నమ్మకం. దీన్ని తమరు వేరెవరికైనా ఇవ్వగలరు!" అన్నాడు.



అందుకు సాధువు మౌఅడ్డంగా తలవూపి, ''ఈ క్షణం నుంచీ తాయెత్తు నీది. తాయెత్తు వద్దనుకుంటే, అర్హులైన మరెవరికైనా నీవే ఇచ్చుకో. అనర్హులకిచ్చేవా, అనర్థంజరుగుతుంది,'' అన్నాడు.

చిక్కనేమన్న అనంతుడికి, ఆ తాయెత్తును స్వంతం చేసుకోవాలని కోరిక పుట్టింది. అందుకని, ''స్వామీ! అనర్థం అంటే ఏమిటి? అనర్హుడనగా ఎవ్వరు?'' అని అడిగాడు.

సాధువు మౌనవ్వి, ''కొన్ని విశేషాలు అనుభవంతో కానీ అర్థంకామౌఅనర్హుడి వద్ద ఈ తాయెత్తు చేరితే అనర్థంకలుగుతుందన్నాను కదా? అందువల్ల, ఏ ఒక్కరూ ఆ తాయెత్తును ఎక్కువకాలం దగ్గరుంచుకోలేరు. ఎవరికిచ్చినా అది తిరిగి మొదటి అనర్హుణ్ణే చేరుకుంటుంది. తాయెత్తు వెనక్కు తిరిగి వచ్చినప్పుడల్లా, ఆ మొదటి అనర్హుడిలో జీవన తేజం కొంచెం కొంచెంగా తగ్గుముఖం పడుతుంది. క్రమంగా ఏ సన్యాసో అవతాడు గానీ, అతడికి మోక్షముండదు,'' అన్నాడు.

సాధువు చెప్పడం పూర్తయ్యాక రంగన్న, అనంతుడితో, ''నీకీ తాయెత్తుపైఆశ కలిగినట్లు నాకు తోస్తున్నది. దీన్ని నీకివ్వడానికి, నాకు అభ్యంతరం లేదు. ఎందుకంటే, నువ్వా అనర్హుడివి కాదనే, నా నమ్మకం!'' అంటూ తాయెత్తును అనంతుడికిచ్చాడు.

అనంతుడా తాయెత్తును తీసుకున్నాక, ఏ పని తలపెట్టినా కలిసీ వచ్చేది. అయితే, అప్పుడు కలిగే సంతోషాన్ని ఎవరితో పంచుకోవాలన్నా దుఃఖం వచ్చేది. అందుకని అందరూ అనంతుణ్ణి అసూయాపరుడనే వారు. ఏడాది తిరక్కుండా అతడు దాన్నివేరెవరికో ఇచ్చాడు. కానీ ఏడాదిలోపలనే అది అతడికి తిరిగి వచ్చింది. ఇలా నాలుగుసార్లు జరిగే సరికి, అనంతుడికి జీవితం పైదవిరక్తి పుట్టింది. క్రమంగా అతడి ఆరోగ్యం దెబ్బతిన్నది. వెలుతురు చూడాలంటేనే భయం పట్టసాగింది. ఈ పరిస్థితుల్లో అతడు సన్యాసం పుచ్చుకుని, రక్కసి కొండలోని పాతాళగుహకు చేరుకున్నాడు.

తన పుత్రుడు అనంతుడికి పట్టిన దుస్థితికి తనే కారణమని, రంగన్న బాధపడుతూండేవాడు. అతడొకసారి పాతాళగుహకు పోయి అనంతుణ్ణి కలుసుకుని, ''ఆ తాయెత్తు ఇలాంటి పరిస్థితికి దారితీస్తుందని, నేనూహించలేకపోయాను. నీకు ముక్తికలిగేదాకా, నాకూ ముక్తిరాదు. కాబట్టి, నీకు ఆ తాయెత్తునుంచి విముక్తిలభించే ప్రయత్నం,



నేనూ చేస్తాను ,'' అన్నాడు కానీ, ఈలోగానే రంగన్న మరణించాడు .

అనంతుడు, తాయెత్తును గురించి వివరాలన్నీ శివయ్యకు చెప్పి, ''నాయనా! నాకు ముక్తి లభించేవరకూ, నా ప్రాణ మిత్రుడైన నీ తండ్రి రంగన్నకూ ముక్తిలేదు . అంటే, అతడి ఆత్మ ఇంకా ఈ భూమ్మీదే పరిభ్రమిస్తూనేవుంది. తన ముక్తి కోసం, నా ముక్తికోసం మీ నాన్న నిన్నిక్కడకు వెళ్ళమని చెప్పాడుకానీ, తాయెత్తును గురించిన మూల రహస్యం దాచిపెట్టాడు . నా స్వార్థం కోసం నేను నీకీ తాయెత్తును ఇవ్వలేను కాబట్టి, నీకు నిజం చెప్పేశాను. ఎలాగూ నువ్వీ తాయెత్తును నీవద్ద ఏడాదికంటే వుంచుకోలేమూతాయెత్తును తీసుకుని నువ్వూ ఇబ్బంది పడనేల? తిరిగి దాన్ని నాకు ఇచ్చి నన్ను మరింత ఇబ్బంది పెట్టనేల?'' అన్నాడు .

అప్పుడు శివయ్య వినయంగా, ''మా నాన్న పరోపకారి; అయినను నేను చాలా స్వార్థపరుణ్ణని కూడా తెలుసు . నా స్వార్థంలో కూడా పరోపకారాన్ని కలపాలనుకోవడం, ఆయన గొప్పతనం. నా తండ్రి ఆత్మకు ముక్తి, మీకు ముక్తి లభించడంలో, నా స్వార్థం ఉపయోగపడితే, అంతకంటే సంతోషం నాకూ మరేదు . మీ రా తాయెత్తును నాకు ఇవ్వండి. దాన్ని నేను శాశ్వతంగా నాదగ్గరే దాచుకుంటానని మాట ఇస్తున్నాను !'' అన్నాడు .

అప్పుడు అనంతుడు చేయెత్తి శివయ్యను దీవించి, తాయెత్తను అతడికిచ్చాడు . ఆ తాయెత్తును తీసుకున్నాక, అతడేపని చేసినా బాగా కలిసొచ్చింది. అయితే, శివయ్య తన సంపద సుఖంగా అనుభవిస్తూ, తనలాగా సుఖంగా ఉన్నవారిని కాక, కష్టనష్టాల్లో ఉన్న వారిని మాత్రమే కలుసుకుని తగిన విధంగా సాయపడేవాడు . ఆ సమయంలో అతడు కంట తడిపెడితే, అది తాయెత్తు ప్రభావమని తెలియక, అందరూ అతడి మంచితనంగా భావించి మెచ్చుకునేవారు.

ఈవిధంగా శివయ్య వద్ద ఆ తాయెత్తు చేరి ఏడాది గడిచింది. ఆయేడాదిలో ఏడు తరాలకు సరిపడే ఆస్తిని సమకూర్చుకున్నాడు . అవి సంక్రాంతి రోజులు . శీతాకాలం గనక, తెల్లవారు జామున, చలిమంటలు వేసుకునే వారు . ఆ సమయంలో, అనంతుడు గుహ నుంచి బయలుదేరి వచ్చి, తన ఇంటి ముందు చలిమంటల సమీపాన నిలబడివున్న శివయ్యను కలుసుకుని, ''నాయనా! ఏదీ ఆ తాయెత్తు ఒకసారి నాకివ్వు,'' అని అడిగాడు.

మెడలో వేలాడుతున్న తాయెత్తును తీసి శివయ్య, అనంతుడికిచ్చాడు. అనంతుడు దాన్ని తిప్పి తిప్పి చూసి, శివయ్యతో, "ఒక ముఖ్య విషయం చెప్పదలచివచ్చాను. నీ కారణంగా, నీ తండ్రి ఆత్మకు ముక్తి లభించింది. నాకూ ముక్తి లభించనున్నది. ఇక ఈ తాయెత్తు అవసరం నీకు లేదు. దురదృష్ట వశాత్తూ ఇది, ఏ అనర్హుడి పరమో అయితే తిరిగి కథ మొదటికి వస్తుంది," అంటూ తాయెత్తును చలిమంటల్లోకి విసిరివేసి, శివయ్యను దీవించి వెళ్ళిపోయాడు.

బేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, శివయ్య స్వార్థం పరోపకారానికిదారితీసింది. అయితే, స్వార్థం మెచ్చుకోతగ్గదా? అనంతుడి దీవనతో తాయెత్తుకున్న దుష్టప్రభావం పోయినట్లే గదా? అలాంటప్పుడు, అనంతుడు గతంలోనే ఇంకెవరినైనా అలా దీవించి వుండవచ్చు గదా? ఈ సందేహాలకు సమాధానం తెలిసీ కూడా చెప్పక పోయావో, నీ తల పగిలి పోతుంది," అన్నాడు.

దానికి విక్రమార్కుడు, "స్వార్థం మెచ్చ తగ్గదికాదు. అయితే, స్వార్థం స్వలాభానికే తప్పి, ఇతరులకు హాని కలిగించక పోతే, స్వార్థాన్ని తప్పుపట్టనవసరం లేదు. శివయ్య స్వార్థపరుడేగాని, చెడ్డవాడు కాదు. చేసిన పనికి తగ్గ ప్రతిఫలం కావాలనే స్వభావం వాడిది. ఇకపోతే తాయెత్తు దుష్టప్రభావం అనంతుడి దీవెనల వల్ల పోలేదు. శివయ్య తండ్రి గొప్పతనం వల్ల, శివయ్యలో వచ్చిన మంచి మార్పు కారణంగా పోయింది. అతడు తాయెత్తు దుష్టప్రభావాన్ని కూడా, తెలివిగా మంచివాడన్నపేరు తెచ్చుకునే విధంగా ఉపయోగించుకున్నాడు. దాని ద్వారా సంపదలను సమకూర్చుకుని ఇక తాయెత్తు లేక పోయినా స్వశక్తితో ఉన్న సంపదను మరింత పెంచుకోగల స్థాయికి ఎదిగాడు. పది మందిలో మంచివాడన్నపేరు తెచ్చుకోవడానికి నేర్పుగా దానిని ఉపయోగించుకున్నాడు. అందువల్ల శివయ్య, ఆ తాయెత్తును పొందడానికి అర్హుడిగా మారాడు," అన్నాడు.

రాజుకు ఈ విధంగా మౌనభంగం కలగగానే, బేతాళుడు శవంతో సహా మాయమై, తిరిగి చెట్టెక్కాడు. – (కల్పితం)

[ఆధారం: "వసుంధర" రచన]





పావురాల తపాలా!



ఒక చోటినుంచి వు రోచోటికి సివూ చారం చేరవేంయ్యా లంటే ప్రిస్తుతం-తపాలా, టెలిఫోన్, టెలిగ్రాఫ్, ఫ్యాక్స్, ఇ-మెయిల్ అంటూ ఎన్నెన్నో అత్యాధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాల్లు . అల్లు తే, ఇవన్నీ రాకపై ర్వం వు నవాళ్ళు సిందేశాలు పంపడానికి పావురాలను ఉపయోగించే వారని మనకు తెలుసు. అల్లు తే, ఈ విధానం ఇప్పిదు పై ర్తిగా అంతరించి కాలగర్భంలో కలిసీ పొల్లు ందా అంటే అదేంకాద్ర . ఒరిస్సా రాష్ట్రం కటక్ జిల్లాలోని ఒక పొలీవ్స్టాషిన్లో వేలాది పామతాలు పేంచు త్రూ , వాటికి ఇతర పొలీవ్స్టాషిన్లకు వ్రు ఖ్యంగా కొండ ప్రాంతాలకు సిందేశాలన్ర తీసుకువెళ్ళడానికి శి˘ఇనిస్తున్నార్ర . సివూ చారం ఉన్న చిన్న గొట్టాలన్ర పామతం కాలికి కట్టి వదు ల్రు తార్ర . అదినిర్దిష్టి ప్రిదేశానికి ఎగిరివెళ్ళి, సాయంకాలానికల్లా ప్రిత్యు త్తరంతో తిరిగివస్తుంది!

విలక్షణమైన శివాలయం



సాధారణంగా శివాలయాలలో శివుణ్ణి శివలింగాకారంలో పై జించడం సింప్రిదాయ్రు ం. హివూ లయ్ర ప్రాంతంలోవున్న అవు ర నాథ్‌లో మంచుతో ఏర్పడే శివలింగాన్ని దర్శించడానికి నిర్దిష్టమైన వూ సాలలో భక్తులు , తండోపితండాలు గా యూ త్ర చేయ్ర డం వు నకందరికీ తెలిసీనదే. ఒకే ఒక ఆలయ్ర ంలో వూ త్రం పిరవు శివుణ్ణి లి ంగాకారంలో కాకుండా నటరాజ రూపింలో ఆరాధిస్తున్నార్ర . అదే తవి శ నాడులో వెలసిన చిదంబర నటరాజ క్షేత్రం. విలక్షణమైన ఈ ఆలయంలో పరమశివుడు పంచభూతాలలో ఒకటైన ఆకాశరూపంలో వెలిశాడని భక్తుల విశ్వాసిం. భరతవ్రు ని తన నాట్య శాస్త్రంలో వర్ణించిన 108 నాట్య భంగివు లలో శిల్పాలు ఉండడం ఈ ఆలయూ నికి ఉన్న వ్ర రొక విశిష్టిత!

మన పూర్వగాథలు - *26*

పిసినారి కోరిన వరం!

వారణాసిలో లాలూసేర్ అనే ఒక వడ్డీవ్యాపారి ఉండేవాడు. ధనవంతుడేగాని అతడు పరమ పిసినారి. అతడి భార్య మంగూబాయి ఎప్పుడైనా తీర్థయాత్రకు వెళదామంటే సేర్ మండిపడి, "పరమశివుణ్ణే అవమానిస్తావా? నీకెంత ధైర్యం. ఎక్కడెక్కడి నుంచో రోజూ వేలాది మంది భక్తులు కాశీవిశ్వనాథుణ్ణి దర్శించడానికి ఇక్కడికి వస్తూంటే, పూర్వ జన్మలలో చేసుకున్న పుణ్యం ఫలితంగా ఇక్కడే పుట్టి నివాసముంటూన్న మనకు వేరొక తీర్థయాత్ర ఎందుకే వెర్రిమొహమా? నోరు మూసుక్కూర్చో," అనేవాడు.

భర్త స్వభావం తెలిసిన భార్య మరినోరెత్తలేక పోయేది.


ఇలా ఉండగా శివరాత్రి వచ్చింది. మరుసటి రోజు తెల్లవారుజామున గంగానదిలో పుణ్య స్నానం చేయడానికి భక్తులు తండోపతండాలుగా వెళుతున్నారు. దానిని చూసిన లాలూసేర్ భార్య, "మనమూ వెళ్ళి గంగాస్నానం చేసివద్దాం రండి. పుణ్యప్రదమైన రోజు కదా?" అన్నది ఎంతో కుతూహలంతో.

"అవును, పుణ్యప్రదమైన రోజే. తీర్థఘట్టానికి వెళితేచాలు. 'మీకోసం ప్రార్థిస్తాను. మంత్రాలు చదువుతాను. కాసులివ్వండి, పాపాలు తొలగించుకోండి,' అంటూ పూజారులు చుట్టుముడతారు. ఇదంతా నీకు తెలియనిది కాదు కదా?" అన్నాడు సేర్ విసుగ్గా.

అయినా భార్య పట్టుబట్టడంతో సేర్‌కు బయలుదేరక తప్పలేదు. నదీతీరంలో ఎవరూ లేని చోటికే వెళ్ళి స్నానం చేయాలని భార్య వద్ద మాటతీసుకుని మరీ బయలుదేరాడు.

ఆ సమయంలో పార్వతీ పరమేశ్వరులు అదృశ్యంగా గంగాతీరంలో సంచరించసాగారు. ప్రజల భక్తిశ్రద్ధలను కళ్ళారా చూసిన పార్వతీదేవి పరమానందం చెందింది. "ఈ భక్తుల కోరికను





తీర్చి భగవత సాాత్కారం కలిగించవచ్చు కదా?'' అని భర్తను ప్రశ్నించింది.

పిరవు శిమత్రు వు ందహాసిం చేసీ, ''ఈ భక్తులలో ఎవరికీ భగవత సాాత్కారం పొందాలన్న కోరిక లేదు . ఏవేవో, ప్రాపించిక ఈప్సితాలతో ఆచారం ప్రకారం మిథ్యా స్నానాలు ఆచరిస్తున్నార , అంతే,'' అన్నాడు .

అప్పిడే పార్వతీపూ త ద ష్టి లాల్సూసర్ దంపి తు ల పీ ద పిడింది. ''అదిగో చూ డు ! అ భక్తుడు ప్రశాంతంగా ధ్యానం చేయు డానికి తన భార్యను ఏకాంత ప్రదేశానికి వెంటబెట్టుకు వెళుతున్నాడు. అతడు కూడా అందరిలాంటి వాడేనంటావా?'' అన్నది ఆశ్చర్యంగా.

వెంటనే ఒకుదపి జారి రూ పింలో పిరవు శిమత్రు సర్ను సిపీ పించాడు . అతన్ని చూ డగానే గత్ర క్కు వు న్నసర్, ''నువ్వెందుకు నాదగ్గరికి వచ్చావు? నాకు నీ సాయు ం ఏపీ వద్దు . నాకోసిం వు మ్వా ఎలాంటి వు ంత్రాలూ చదవనవసిరం లేదు . వెంటనే ఇక్కణ్ణించి వెళ్ళిపో. అనవసిరంగా నాకు కోపిం తెప్పించకు,'' అన్నాడు .

''నాయు నా, ఇ వి చాలా శు భఘడియు లు . పి జారి వు ంత్రాలు చదివితేనే నీకు మిణ్యాం సిద్దిస్తుంది. వు ంత్రాలు చదవడానికి నీ వు ంచి నేను పెద్దగా ఆశించలేదు . ఆనవాలు తీ కోసిం ఎంతో కొంత ఇచ్చుకుంటేచాలు . నీకు మిణ్యాం సిద్దించడవే నాకు ప్రధానం,'' అన్నాడు పి జారి రూ పింలోవున్న శిమత్రు ప్రశాంతంగా.

భార్యకూడా ప్రాధేయు పిడడంతో,సర్, ''సిరే, ఒకే ఒక దవ్మిడీ ఇస్తాను . అంతకన్నా ఎక్కువ ఆశించవద్దు,'' అన్నాడు .

''అలాగే,'' అన్నాడు పి జారి.

లాల్సూసర్సితీసివే తంగా వెళ్ళి స్నానం చేశాడు . పి జారి వు ంత్రాలు వల్లిస్తూ దంపితు లను దీవించి, ద ిణ కోసిం చెయ్యి చాపాడు .

''దవ్మిడీ ఇస్తానన్నాను గాని, అది ఇప్పిడే ఇస్తానన్నానా? నేను డబ్బేదీ తీసి కురాలేదు ,'' అన్నాడుసర్.

''వు ంచిది నాయు నా! నేను నీ ఇంటికి వచ్చే మిత్రుకుంటాను ,'' అంటూ వాళ్ళవెంట బయు లు దేరాడు . పార్వతి కూ డా అ ద శ్యంగా వా ళ్ళను అను సిరించింది.

ఇంటిలోపలికి వెళ్ళిన సేర్ బట్టలు మార్చు కుని బయు టకు వచ్చి, ''ఇప్పిడు నా దగ్గర డబ్బులు లేవు.తరవాత రా,'' అన్నాడు .

''అలాగే!'' అంటూ శిమత్రు అక్కడినుంచి వెళ్ళిపోయి, మరురోజు వచ్చాడు.

సర్ ఆయు న్ని చూ డగానే, ''అరరే, కాస్త పు ందు రాలేక పోయూ వా? ఉన్నది ఇప్పిడే వేరొకరికి ఇచ్చేశాను . రేపిరా,'' అన్నాడు .

అలా రోజులు గడు స్తున్నాయే తప్పిసర్ దవ్మిడీ ఇచ్చిన పాపాన పోలేదు . తిరిగి తిరిగి విసు గొచ్చి అతడే పూ నేస్తాడని అత డి ఆశ.

అల్లు నా పై జారి వదలలేదు. అపారవైన సిహి నంతో రోజూ రాసాగాడు.

పై జారి అప్పు ఎగ్గొట్టడానికిసుర్ రకరకాలు గా ఆలోచించసాగాడు. ఒక రోజు పై జారి తన ఇంటికేసీ రావడం దూ రంను ంచే చూ సీనసుర్, తను ఇప్పుడే చనిపోలు నట్టు పై జారితో చెప్పును ని భార్యను పిుతపూ లు ంచి, గబగబా లోపలికి వెళ్ళి పోయూ డు.

మంగూబాయి అమిత ఆవేదన చెందింది. అల్లు నా, పై జారి రాగానే భర్త చెప్పమన్నట్టే చెప్పింది.

"ఎంత దారు ణం జరిగిపోలు ంది, తల్లీ," అని సాను భూ తి కనబరచిన పై జారి, "నీ చని పోలు న భర్తకు తన అంత్య క్రియు లకు ఖర్చు చేయు డం కూడా నచ్చదని నీకు బాగా తెలు సు కదా? దమ్మిడీ ఖర్చులేకుండా నేనాపని పై ర్తి చేసి పెడతాను. అతని ఆత్మశాంతిస్తుంది," అన్నాడు.

ఆ తరవాత పూజారి ఇంటిలోపలికి వెళ్ళి బిర్రబిగు సు కుపిడి పోలు మన్నాసుర్‌ను, భు జాలపై కెత్తుకుని నదీతీరం కేసీ నడవసాగాడు. ఏం చేయు డానికీ తోచక వు ంగూ బాయి ఆయు నవెంట వక్షనంగా నడవసాగింది.

పై జారి తనను నదిలో పడవేసులోగా ఏదైనా కొత్త ఎత్తు గడ వేయూ లను కున్నాసుర్, ఆయు న భు జంపైను ంచి కిందికి దూ కి, "వు హాత్మా! తవు రు పవిత్ర స్వరూ పిుు ! లేకుంటే చచ్చిన నాకు తవు దివ్య స్పర్శతో ప్రాణాలు తిరిగి వచ్చే వేనా? క తజ్ఞతలు," అన్నాడు.

ఆ వూ టతో దయాసింధువైన పరమశివుడు అతడి ముందు ప్రత్యక్షమై, "నాయు నా! నేనే పై జారి రూ పంలో వచ్చాను. నీ ఆస్తులను రక్షించు కోవడంలో నీకున్న శ్రద్ధాసక్తులు అను పవూ నం. అలాంటి శ్రద్ధాసక్తులను ఆధ్యాత్మిక లక్ష్యాన్ని అందు కోవడానికి వినియోగిస్తే నీ జన్మ ధన్యవు మా తు ంది. ఇప్పుడు ఏదైనా వరం కావాలంటే కోరు కో, ఇస్తాను," అన్నాడు.

లాల్యాసుర్ చేతు లు జోడించి, "నీకు నాపై ద అంతటి కరు ణే గనక మాంటే, నేను నీకు బాకీపడ్డ ఆ ఒక్క దమ్మిడీ చెల్లించనవసరంలేదని చెప్పు. అదే చాలు!" అన్నాడు.

"తథాస్తు!" అంటూ ఆశీర్వదించిన పరవు శివుడు వు ందహాసం చేస్తూ అద శ్యంగా మన్న పార్వతి కేసి చూశాడు. ఆమె విచార వదనంతో కనిపించింది.

"వూ నవులకు తవు కు నిజంగా కావలసిన అసలైన జ్ఞానం ఏదో తెలు సు కునే చైతన్యం ఉదయి ంచేంత వరకు వు నం వేచి ఉండక తప్పదు. అవసరం లేదను కున్న వాటిని వాళ్ళకు వు నం అందజేయు లేవు కదా?" అన్నాడు పరవు శివుడు గంభీరంగా.

– బిందు సార్



చందమామ కబుర్లు

రికార్డు సృష్టించిన సమావేశం!



గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ప్రపంచ రికార్డు లను నమోదు చేస్తుందని మనకందరికీ తెలుసు. భారత దేశంలోని వ్యక్తులకూ, సంస్థలకూ మాత్రమే పరిమితమైనది లిమ్కా బుక్. గిన్నిస్ బుక్, లిమ్కా బుక్ ఈ రెండింటిలో ఏదైనా ఒకదానిలో స్థానం సంపాదించిన దాదామిఖ్ఖు పేృ వుంది భారతీయులు ఇటీవల ఢిల్లీలో సమావేశమై వివిధరంగాలలో తమ కున్న ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడానికి విజయవాడ నుంచి వచ్చిన శేషు బాబు 30 గం.ల 10 నిమిషాలు కదలా మెదలక నిలబడి అందరి దృష్టినీ ఆకర్షించాడు.

సమావేశ కార్యక్రమాలన్నీ పూర్తయ్యేంత వరకు అతడు స్థాణువులా నిలబడే ఉన్నాడు. ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసిన 'భారత గౌరవ్' కార్యకర్తలు, ''శారీరక మానసిక శక్తిసామర్థ్యాల పరిమితులను అధిగమించి చూపే వీళ్ళ ప్రదర్శనలను'' చూడడం జీవితకాలంలో ఒక్కసారే లభించే అరుదైన అద్భుత అవకాశం అన్నారు.

దంత శక్తి!



వి. రాధాకృష్ణన అనే మలేసియా భారతీయుడు ఒక్కొక్కటి 260 టన్నుల బరువున్న నాలుగు రైలు పెట్టెలను తన పళ్ళతో 4 మీ. (15 అడుగుల) దూరం లాగాడు. క్వాలాలంపూర్‌లో జరిగిన ఈ దంతబల ప్రదర్శనను తిలకించడానికి అప్పటి ప్రధాన మంత్రి శ్రీ మహథిర్ మహ్మద్‌తో పాటు పలు ప్రముఖులు హాజరయ్యారు. 37 సం. యువకుడైన వి. రాధాకృష్ణన తన పేరును గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చూసుకోవడానికి ఉవ్విళ్ళూరుతున్నాడు.

పాఠకులకు కథల పోటీ
ఉత్తమ రచనకు రూ. 250 బహుమతి

ఈ కింది కథను చదవండి:

చంద్రపురం గ్రామ ప్రజలు ఒక గుడిని నిర్మించి, నిత్య పూజల కోసం ఒక పూజారిని నియమించారు.

పూజారి దురాశాపరుడు. చంద్రపుర గ్రామప్రజలకు దేవుడంటే అమిత భక్తి అని పూజారి గ్రహించాడు. వాళ్ళ భక్తిని అడ్డుపెట్టుకుని, వాళ్ళనుంచి తనకు కావలసిన వాటిని రాబట్టుకోవాలని పథకం వేశాడు. ఒకరోజు పూజారి గుడిలో దీపం పెట్టి పూజ చేయడానికి రాలేదు. మధ్యాహ్నా మయింది. కారణం ఏమిటో తెలుసుకోవాలని గ్రామపెద్దలు కొందరు పూజారి దగ్గరికి వెళ్ళారు.

''రాత్రి దేవుడు నా కలలో కనిపించి, 'నా పూజారివైన నువ్వు ఇలా బికారిలా ఉండడం నాకిష్టంలేదు. పట్టువస్త్రాలు కట్టుకుని మెడలో బంగారుహారం ధరించిరా,' అని ఆజ్ఞాపించాడు. కాబట్టి దేవుణ్ణి తృప్తి పరచాలంటే ఆ రెండూ కావాలి. అది దేవుడి ఆజ్ఞ!'' అన్నాడు పూజారి.

గ్రామపెద్దలు ఒకచోట సమావేశమై చర్చించి, ఎలాంటి చర్య తీసుకోవాలో నిర్ణయించారు.

- గ్రామస్థులు తీసుకున్న నిర్ణయం ఏమిటి? పూజారి జీతబత్తాలు పెంచి, విలువైన వస్త్రాభరణాలు కొనుక్కోవడానికి సాయపడాలనుకున్నారా?
- పూజను అలాగే కొనసాగించమని పూజారిని పురమాయించి, దేవుడు ఇంకా ఎలాంటి సూచనలు ఇస్తాడో వేచిచూడాలనుకున్నారా?
- పూజారిని మార్చాలని నిర్ణయించారా?

100-150 మాటలతో కథకు ముగింపురాసి మాకు పంపండి. కవరు మీద 'కథల పోటీ'కి అని రాయండి. కింది కూపన్‌ను తప్పక జతచేయండి.

కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ: జూన్ 30, 2004

పేరు ______________________ వయసు _______ పుట్టిన తేదీ _________

పాఠశాల ______________________________ తరగతి ______________

ఇంటి చిరునామా ____

____

_________________________________ పిన్‌కోడ్ ____________

తల్లి/తండ్రి సంతకం   విద్యార్థి/విద్యార్థిని సంతకం

చందమామ ఇండియా లిమిటెడ్

82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097

THE ADVENTURES OF G-man



యాతన ద్వీపంలో పిక్నిక్
1వ భాగం

TERROLENE
THE MASTER OF DARKNESS

బాగా డబ్బున్న, శక్తివంతుడైన టెరోలీన్, నేర భయవిహ్వలిత విశాల సామ్రాజ్యానికి అధిపతి
చట్టానికి కట్టుడివేస్తున్నట్లుగా ఎలామటీ అవుతూ పిల్లన్ని అపహరించి వాళ్ళ జీవాధార శక్తి
శాశ్వతమైన యవ్వనాన్ని పొందేందుకు వినియోగించడం కోసం

టెరోలీన్ యొక్క స్మోకింగ్ పైప్, వదలే గ్యాస్, తన విరోధిని పడగొట్టగలుగుతుంది. ఆ పైప్ వివరాల విరుగుడు వలన ఆ దుష్ప్రభావం అతడిపై పడదు.







అతని చేతికర్రలోగల చిన్న స్క్రీన్‌లో తన సామ్రాజ్యంలో జరిగేవి చిత్రాలుగా కనిపిస్తాయి.

టెరోలీన్ బట్టలు సీల్‌టన్ అనే ఉక్కుతీగలూ ప్రత్తి నూలుతో చేయబడతాయి. అణువిస్ఫోటంలో వాటి క్రీజ్ పోగొట్టుకోవు.



హఠాత్తుగా తప్పించుకోడానికి టెరోలీన్ షూస్‌లో, శక్తిగల జెట్స్, లోపలే అమరివున్నాయి.

SURYARAJ

ఇండియన్ ఆర్మీ 4వ రెజిమెంట్ ఆఖరి యుద్ధాన్ని చేసారు ఆ రోజున.
హిమాలయాల ఎత్తుల్లో శత్రువు దొంగదెబ్బ తీసి వ్యూహంలోకి చొరబడుతూ







వదిలేసిన ఆ అంతరిక్ష నావలో,
మరో లోకపు శక్తి రూపం
మేజర్ సూర్యరాజ్ పైన
అనేక టెస్టులు చేస్తుంది.

భవిష్యవాణి చెప్పిన
వ్యక్తి ఇతడేనా?

అతని ఆత్మ పవిత్రమేనా?

ఇతడి మనసు దిట్టమేనా?

సహాయం కోసం లోకపు
ఆర్తనాదానికి జవాబు ఇతడేనా?

ఈ సాహసకృత్యాలన్నీ చేసేందుకు అతడు తగునా?

అతడు
మంచికోసం
పోరాడగలడా?

చూస్తే అలాగే
అనిపిస్తోంది...

కానీ మొదట అతన్లో పరివర్తన తేవాలి ఇలా...



చెడుని విధ్వంసం చేసేవాడు.

ఈ భూమిని పరిరక్షించే ఫేలియన్ గార్డియన్స్ గాలించేది ఈ అతీత వ్యక్తి కోసమే. దురాశ, ద్వేషం, క్రూరత్వం, అహంకారంతో చల్లని భూమాతను విధ్వంసం చేసే అవాంతరాన్ని మట్టుబెట్టే ఒకేఒక శక్తి ఇది.


గోళం

చివరికి, గోళం చేసిన దశాబ్దపు అన్వేషణ ముగిసింది. ఒక నూతన కర్తవ్యం చోటుచేసుకుంది. జీ-మేన్ చెడుతో చేసే పోరాటానికి తోడ్పడుతూ, దారిచూపుతూ ప్రోత్సాహించేందుకోసం.

జీ-మేన్ తన శక్తి కిరణాలను రిమ్మేత్తించడానికి, కాపాడటానికి, పట్టుకోడానికి వినియోగిస్తాడు, చంపడానికి కాదు.

ఈ కిరణాలు మూడు స్థాయిల్లో ఉన్నాయి

నీలికిరణం - బలమైనది
ఆకుపచ్చకిరణం - తీవ్రమైనది
ఎర్రకిరణం - అతితీవ్రమైనది



జీ-బ్యాండ్, ప్రపంచంలో జరిగే ఘాతుకకృత్యాల సంకేతాన్నిస్తుంది. భూమి చుట్టూ పరిభ్రమించే వ్యోమ నేత్రాలతో, గోళంతో, ఉపగ్రహాలతో.



సూర్యరాజ్ తన ట్రెయిలర్ స్థావరంతో ఎల్లవేళలా సంప్రదిస్తాడు అదొక చిన్న అంతరిక్ష నావ. ఆ వాహనం, సంకేతాల్ని అందుకుంటుంది, పంపిస్తుంది.

జీ-మేన్, స్పెషల్ ఫార్ములా పార్లే-జి బిస్కట్స్‌నుంచి తన శక్తులని పొందుతాడు.





రోజుకి రోజు ముసలాడిలా
కనిపిస్తున్నది ఎవరని.
జుట్టు కాస్త నెరిసినట్టుగా
కనిపిస్తోంది కదూ?

KRASSH

హా! హా! హా! ఓల్డ్ బుల్లీ,
కాలాన్ని నిలిపేసేందుకు
ఈ కఠోరశక్తిని వాడడమా...

అద్దం గాలిలో
అలా మటుమాయమైంది.


శాశ్వతంగా నిలిచే
యవ్వనం ఇక నాది...
తెలివితక్కువ అద్దం.


సొరంగపు తలుపుల వెనక, రహస్య ఆశయంతో ఆల్ సేవలో మునిగాడు
ఆ అదృష్ట వదిరింపుల వేళలలో ఇంకా గింగురుమంటున్నాయి.
ఒక దురాలోచన అతడి మెదడులో చోటుచేసుకుంది.
ఆ... తెలిసింది! నేనిక ఎప్పుడూ, యవ్వనంగా ఉండేందుకు కొందరి పిల్లల్ని వేరడిస్తాను
KHEHEHEHEHEHE

ఇక టెలోన్ సృష్టిస్తాడు ఫైల్మోటోన్ — పిల్లల శక్తిని పీల్చేసి, ఆ శక్తిని టెలోన్‌కి బదిలీ చేసే మహాయంత్రం అది.
అది అతడిని యవ్వనంతో ఉంచేందుకు తోడ్పడుతుంది.

నా ఫైల్మోటోన్‌ని శక్తితో నింపేందుకు నాకు పిల్లలు కావాలి. అక్కడ అలా చూస్తూ నిలబడకు, వెళ్లు !



ఈ ప్లాన్‌తో యజమాని సంతోషిస్తాడు.

పడమటి కనుమల్లో ఒకచోట.



ఒక బస్సు హిల్ స్టేషన్ ఖండాలా వైపు మలుపు తిరుగుతోంది.

పిల్లలు స్కూల్ పిక్నిక్‌కి వెడుతున్నారు.

కిటికీ బయట పెట్టద్దు నీ చెయ్యి





ఒక హెలీకాప్టర్, శక్తి గల ఎలక్ట్రోమేగ్నెట్స్ సహాయంతో ఆ బస్సును రోడ్డుపైనుంచి పైకి ఎత్తేసింది.

వైల్డ్‌స్టోన్, వచ్చేస్తున్నాం !



ఆ హెలీకాప్టర్, పిల్లలున్న ఆ బస్సుని ఇండియన్ ఓషన్‌లో రహస్య ద్వీపానికి తరలిస్తుంది.

ఈ పిల్లల్ని మళ్లీ సజీవంగా చూడగలుగుతామా? కే-మేన్ వాళ్లని కాపాడగలుగుతాడా? ఇక రెండవ భాగం కోసం ఎదురుచూడండి





బాటసారులు

రాజేంద్రపురి రాజ్య సరిహద్దుల్లో పాడుపడిన సత్రం ఒకటి ఉండేది. ఒకరాత్రి వర్షానికి జడిసి నలుగురు బాటసారులు ఆ సత్రంలో తలదాచుకున్నారు. వారిలో ఇద్దరు యువకులు, తెల్లటి గడ్డంతో ఒక వృద్ధ సాధువు, దేశదిమ్మరిలా ఉన్న ఒక మధ్యవయస్కుడు ఉన్నారు.

నిద్ర పట్టని కారణంగా యువకులిద్దరూ ఏవో మాట్లాడుకోసాగారు. సాధువు వసారాలో కూర్చుని వర్షం కేసి చూస్తూ, ఏవో తత్వాలు మననం చేసుకుంటున్నాడు. దేశదిమ్మరి గోడకు ఆనుకుని కాళ్ళు బార్లా చాపుకుని కునికిపాట్లు పడసాగాడు.

యువకులిద్దరూ పరస్పరం పేర్లు అడిగి తెలుసుకున్నారు. ఒకడి పేరు సునందుడు. రెండవ యువకుడు ఆనందుడు.

"నీది ఏ ఊరు? ఏ పని మీద బయలుదేరావు?" అని అడిగాడు సునందుడు.

"పొరుగు రాజ్యమైన రాఘవేంద్రపురం మాది. కష్టపడి చదువుకున్నాను. కాని మా రాజ్యంలో చిన్న ఉద్యోగం కూడా దొరకలేదు. రాజ్యాధికారులు, వారి బంధుమిత్రుల ప్రాపకం ఉన్నవారికే మంచి ఉద్యోగాలు లభిస్తున్నాయి. లేదా చిన్న ఉద్యోగాలకు కూడా పెద్దమొత్తంలో ముడుపులు చెల్లించుకోవాలి. నా దగ్గర ఆ డబ్బులేదు. ఇక్కడ రాజేంద్రపురిలో అర్హతలకు తగిన ఉద్యోగాలు లభిస్తాయని తెలిసి ఇంతదూరం వచ్చాను. సంస్కృతాంధ్రాలే కాక, గణితశాస్త్రంలో కూడా నాకు మంచి ప్రావీణ్యం ఉంది. రాజధాని విద్యాలయంలో ఏదైనా ఉపాధ్యాయుడి ఉద్యోగం దొరుకుతుందన్న ఆశతో వచ్చాను," అని చెప్పిన ఆనందుడు, "అది సరేగాని, నీ సంగతి ఏమిటో చెప్పు, వింటాను," అన్నాడు.

అందుకు సునందుడు బలవంగా నవ్వి, "దూరపుకొండలు నునుపు అన్నట్టుగా ఉంది మన పరిస్థితి. మాది రాజేంద్రపురి. నువ్వు ఏ రాజ్యంలో ఉండని ఏకరువు పెట్టిన పరిస్థితులే మా రాజ్యంలోనూ రాజ్యమేలుతున్నాయి. కత్తియుద్ధంలోనూ, గుర్రపుస్వారీలోనూ నాకు మంచి ప్రావీణ్యం ఉంది. అయినా

జి. సి. జీవి



సైనిక శిబిరంలో చిన్న సిపాయిగా కూడా నన్ను చేర్చుకోలేదు. పలుకుబడిగాని, లంచం ఇచ్చుకునే స్తోమతగాని నాకు లేకపోవడమే అందుకు కారణం. మీ రాజ్యం గురించి ప్రశంసలు విని నీలాగే నేనూ రాఘవేంద్రపురం వెళ్ళాలని బయలుదేరాను. ఇప్పుడు చూడబోతే మనమిద్దరం ఎవరో చెప్పుకున్న మాటలు విని మోసపోయినట్లనిపిస్తున్నది," అన్నాడు గాఢంగా నిట్టూరుస్తూ.

"అసలు ఈ అసత్యప్రచారం మన రాజ్యాల్లో ఎందుకు జరుగుతున్నదో, ఎవరు చేస్తున్నారో తెలియడం లేదు," అన్నాడు ఆనందుడు విరక్తిగా.

అంతవరకు వాళ్ళ మాటలు విన్న వృద్ధ సన్యాసీ, "ఆ సంగతి నేను చెబుతాను, వింటారా?" అన్నాడు.

ఇద్దరు యువకులూ ఆయనకేసి ఆసక్తిగా చూశారు.

"నాయనలారా, నేను చాలా రాజ్యాలు తిరిగాను. చాలా చోట్ల మీరు చెప్పుకున్న అవినీతి, అన్యాయం నిండిమూడడం కూడా గమనించాను. సక్రమ పరిపాలన, ప్రజాసంక్షేమం అన్నవి ఒక్కరాజువల్ల సాధ్యమయ్యేవి కావు. మంత్రులు, సేనాధిపతులు, కోశాధికారులు మొదలైన ఉన్నతాధికారుల సహకారం లేనిదే రాజు ఎంతటి గొప్పవాడైనా ఏమీ చేయలేడు. పైగా, ప్రభువులను సంతోషపరచి వారిమెప్పు పొందడానికీ, తమ స్వప్రయోజనాలు గడుపుకోవడానికీ, ఇరుగు పొరుగు రాజులు తమ రాజ్యం మీదికి దండెత్తి రాకుండా ఉండడానికీ స్వార్థపరులైన అధికారులు, తమ రాజ్యంలో సక్రమ పాలన సాగుతోందనీ, ఎటువంటి కొరతా లేకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉన్నారనీ అబద్ధప్రచారాలు కొనసాగిస్తున్నారు," అంటూ మందహాసం చేశాడు సాధువు.

ఆ మాటలు విన్న ఇద్దరు యువకులూ, "ఈ దుస్థితి మారడానికి మార్గమే లేదా?" అని అడిగారు ఒక్కసారిగా.

"ఉంది. పూర్వకాలంలో ప్రజాక్షేమమే పరమార్థంగా భావించిన రాజులు, తరచూ మారువేషాలతో దేశసంచారం చేస్తూ, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునేవారు. కాని ఇప్పుడా పద్ధతి అంతరించిపోయింది. అందుకే స్వార్థపరుల ఆట సాగుతోంది. ఆ కాలంలో రాజులు నిర్వహించిన కర్తవ్యాన్ని

ఇప్పుడు మీ లాంటి యువకులే నిర్వర్తించాలి. ప్రజలను కూడగట్టుకుని, పాలకుల దగ్గరికి స్వయంగా వెళ్ళి సమస్యలనూ, రాజ్యంలో నెలకొన్న పరిస్థితులనూ తెలియజేయండి. ప్రభు మంచివాడయితే, పరిస్థితులను చక్కబెట్టగలడు," అన్నాడు సాధువు.

అంతవరకు గోడకు చేరగిలబడి కునుకుపాట్లు పడుతూన్న దేశదిమ్మరి చటుక్కున లేచి ఆ ముగ్గురి మధ్యకు వచ్చి కూర్చుంటూ, "అయ్యలారా. మీ మాటలన్నీ విన్నాను. త్వరలోనే పరిస్థితులు చక్కబడడానికి తగిన చర్యలు తీసుకుంటాను," అని మొదటి యువకుడితో, "సునందా, నీకు తగిన మంచి ఉద్యోగం మన రాజేంద్రపురిలోనే లభించేలా ఏర్పాటు చేస్తాను. అలాగే ఆనందుడికి రాఘవేంద్రపురంలోనే అతని అర్హతకు తగ్గ ఉద్యోగం లభించేలా ప్రయత్నం చేస్తాను. ఆ రాజు నాకు మంచి మిత్రుడు," అన్నాడు.

ఆ మాటలు విన్న యువకులిద్దరూ హేళనగా నవ్వుతూ, "ఇంతకూ, తమరెవరో సెలవిచ్చారు కారు, మహానుభావా," అన్నారు.

దానికి దేశదిమ్మరి చిన్నగా నవ్వుతూ లేచి నిలబడి, "నేను రాజేంద్రపురి యువరాజు రవితేజవర్మను. నాకు త్వరలో పట్టాభిషేకం జరగనున్నది. సింహాసనం అధిష్ఠించే ముందు, రాజ్యంలోని స్థితిగతులను ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవడానికి మారువేషంలో ఇలా దేశదిమ్మరిలా సంచరిస్తున్నాను," అంటూ తలపాగానూ, గుబురు గడ్డం, మీసాలనూ తీసి పక్కన పెట్టాడు.

యువకులు ఆనందాశ్చర్యాలతో యువరాజుకు చేతులు జోడించారు.

యువరాజు సాధువు కేసి తిరిగి, నమస్కరిస్తూ, "రాజ్యంలో అవినీతి పెరిగిపోకుండా ఉండాలంటే రాజు ఒక్కడు మంచిగా ఉంటే మాత్రమే చాలదు. అధికారులు కూడా ధర్మబద్ధులై ఉండాలనీ, ప్రజలు అప్రమత్తులై ఉండాలనీ, ప్రజల స్థితిగతులను తెలుసుకోవడానికి రాజు నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలనీ తమరు సూచించిన సలహాలకు సర్వదా కృతజ్ఞుణ్ణి. రాజధానిలో జరుగనున్న నా పట్టాభిషేక మహోత్సవానికి విచ్చేసి, నన్ను ఆశీర్వదించండి," అన్నాడు.

సాధువు మందహాసంతో అంగీకారసూచకంగా తల పంకిస్తూ, యువరాజును ప్రేమతో ఆశీర్వదించాడు.





లంచగొండి


బ్రహ్మదత్తుడు కాశీరాజ్యాన్ని పరిపాలించే కాలంలో, బోధిసత్వుడు ఆయన వద్ద క్రయాధికారిగా ఉండేవాడు. క్రయాధికారి అంటే రాజ్యానికి అవసరం అయిన వస్తు, వాహనాల్లాంటివి నాణ్యం చేయటంలోనూ, వాటి విలువ కట్టటంలోనూ నేర్పుగలవాడన్నమాట.

బోధిసత్వుడు, కాశీరాజ్యానికి కావలసిన ఏనుగులనూ గుర్రాలనూ, వెండిబంగారాలనూ పరీక్ష చేసి, విలువకట్టి, తన అంచనా ప్రకారం, ఆ జంతువులనూ, వస్తువులనూ తెచ్చిన యజమానులకు డబ్బు చెల్లించుతూండేవాడు.

రాజు బ్రహ్మదత్తుడు పరమ లోభి. ఈ క్రయాధికారి కొనే ప్రతి వస్తువుకూ ఎక్కువ ధర చెల్లిస్తున్నాడని కొందరంటున్నారు. ఇది నిజమై ఉండాలి. ఇలా అయితే, త్వరలోనే నా రాజ్యం దివాలా ఎత్తుతుంది!

రాజు ఒకనాడు ఇలా ఆలోచిస్తూ, ఉద్యానం వైపు కిటికీరెక్కలు తెరిచాడు. అక్కడ ఎండలో ఎంతో శ్రమిస్తూ చెట్లకు నీళ్ళు పోస్తున్నవాడొకడు ఆయన కంటబడ్డాడు. వెంటనే ఆయనకు, ''ఆహా, వీడెంత నమ్మకస్థుడు కాకపోతే, ఇలా ఎండలో శ్రమపడతాడు!'' అన్న ఆలోచన వచ్చింది.

ఆ మర్నాడే రాజు తోటపని చేసేవాణ్ణి, బోధిసత్వుడి స్థానంలో క్రయాధికారిగా నియమించాడు. ఈ కొత్తవాడు తన బుద్ధికుశలత వల్ల వస్తువులు క్రయం చేయటంలో యుక్తి చేసి, తనకు లాభసాటిగా వ్యవహరిస్తాడని రాజు ఆశ. కాని ఈ కొత్తక్రయాధికారి దురాశాపరుడే తప్ప, వివేకం గలవాడు కాదు. అతడికి వస్తుతత్వం గాని, నాణ్యం గాని, దాని విలువ గాని ఏమాత్రమూ తెలియదు. అందుచేత ఏనుగులూ, గుర్రాలూ, వస్తుసామగ్రీ బేరం చేయవలసి వస్తే, తన బుద్ధికి ఏమి తోస్తే అది అడగటమే తప్ప, ఒక సరిఅయిన పద్ధతీ, అంచనా ఉండేది కాదు. ఆ కారణంగా వస్తువులు అమ్మకానికి తెచ్చే వర్తకులకు తరచు నష్టం కలుగుతూండేది. తమ వస్తువులు కొనేది



రాజుగారి క్రయాధికారి గనక, నష్టం కలిగినా మాట్లాడలేక వర్తకులు, ఇచ్చిందేదో పుచ్చుకుని ఇళ్ళకు పోయే వాళ్ళు.

ఒక రోజున ఉత్తర దేశం నుంచి, ఒక అశ్వ వర్తకుడు, ఐదు వందల మేలు జాతి గుర్రాలను తీసుకుని కాశీరాజు వద్దకు వచ్చాడు.

క్రయాధికారి వచ్చి ఐదు వందల గుర్రాలనూ పరీక్షించి, "ఎంత ఆలోచించినా వీటి విలువ ఒక కుంచెడు బియ్యం కన్న ఎక్కువ కాదని పిస్తున్నది. వీటి మూల్యానికి కుంచెడు బియ్యం ఇచ్చి గుర్రాలను శాలలో కట్టి వెయ్యండి," అని ఉత్తరువు జారీ చేశాడు.

అశ్వవర్తకుడు సరాసరి రాజుగారి పూర్వపు క్రయాధికారి అయిన బోధిసత్వుడి దగ్గరకు పోయి, తనకు జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు.

బోధిసత్వుడు అంతా విని, "అయ్యా, ఒకపని చెయ్యి. ఈ కొత్త క్రయాధికారిని తృప్తి పరిచేందుకు, ముందుగా అతడికి లంచం డబ్బులు ఇచ్చి, తరవాత ఇలా అడుగు: 'నా గుర్రాలకు తమరు కట్టిన కుంచెడు బియ్యం విలువ న్యాయంగానే ఉన్నది. అయితే ఈ కుంచెడు బియ్యానికి విలువ ఎంతో తమరు సభలో రాజుగారి ఎదుట చెప్పగలరా?' ఇందుకు క్రయాధికారి అంగీకరిస్తే అతణ్ణి రేపు రాజు గారి దగ్గరకు తీసుకుపో, ఆ సమయంలో నేను అక్కడ ఉండి, నీకు న్యాయం జరిగేలా చూస్తాను," అన్నాడు.

బోధిసత్వుడు చెప్పినట్టుగా ఆ అశ్వవర్తకుడు అప్పటికప్పుడే క్రయాధికారి దగ్గరకు బయలుదేరి వెళ్ళి, అతడికి లంచంగా కొంత డబ్బిచ్చి, బోధిసత్వుడు అడగమన్న విధంగా అడిగాడు.

క్రయాధికారి పరమానంద పడిపోతూ, "దానిదేముంది! ఈ కుంచెడు బియ్యం విలువ చెప్పటం ఏమంత కష్టం కాదు. రేపు సభలో రాజుగారికి ఆ సంగతి చెప్పి, ఆయన చేత సరే అనిపిస్తాను," అన్నాడు.

మర్నాడు రాజసభ కిటకిటలాడుతున్నది. రాజుగారి అనుమతి పొంది బోధిసత్వుడు కూడా వచ్చాడు.

నష్టపోయిన అశ్వవర్తకుడు రాజుతో, "ప్రభూ, తమ కొత్త క్రయాధికారి, నా ఐదు వందల గుర్రాలకూ కుంచెడు బియ్యం విలువ కట్టటం బాగానే ఉన్నది. ఇందులో నా కొక చిన్న సందేహం కలుగుతున్నది. ఆ కుంచెడు బియ్యానికీ విలువ ఎంత?" అన్నాడు.

ఆ క్షణంవరకూ రాజుకు ఈ విషయంగా జరిగినదేమిటో అసలు తెలియదు. అయిన

ఆశ్చర్యపోతూ, కొత్త క్రయాధికారిని, "ఐదు వందల గుర్రాల విలువ ఎంత కట్టావు?" అని అడిగాడు.

"కుంచెడు బియ్యం, ప్రభూ!" అన్నాడు విక్రయాధికారి తొణకకుండా.

"అలాగా! ఐదు వందల గుర్రాల విలువ కుంచెడు బియ్యం అయితే, ఆ కుంచెడు బియ్యం విలువ ఎంత?" అన్నాడు రాజు.

కొత్త క్రయాధికారి తడుముకోకుండా, "కుంచెడు బియ్యం విలువ మరెంతో కాదు, ప్రభూ! కాశీరాజ్యమూ, ఇరుగు పొరుగు సామంత రాజ్యాలూ కలిపితే, ఎంత విలువ మాటుందో, అంత!" అన్నాడు.

విడ్డూరమైన ఈ జవాబు విని, మంత్రులూ, సభలోని రాజోద్యోగులూ, ప్రముఖులూ అవహేళన చేస్తూ చప్పట్లు కొడుతూ రాజు సభలోవున్న సంగతే మరిచి, పొట్టలు చెక్కలయ్యేలా నవ్వటం ప్రారంభించారు.

వాళ్ళల్లో ఒక ప్రముఖుడు లేచి, కొత్త క్రయాధికారితో, "ఇంత కాలంగా రాజ్యాలకు విలువ కట్టటం అసాధ్యం అనుకుంటూ వచ్చాం. కాని, కాశీరాజ్యమంతా కలిసి కుంచెడు బియ్యం విలువ చేస్తుందని, నీ వల్ల ఇప్పుడే తెలుసుకున్నాం. ఆహా, నీ తెలివితేటలు అద్భుతం. ఎంత గొప్ప వివేకివి!" అంటూ గేలిచేశారు.

అప్పుడు బోధిసత్త్వుడు సభముందుకు వచ్చి, "ఈ క్రయాధికారి చెప్పినది పరమసత్యం, అందులో విడ్డూరం ఏమీ లేదు. అతణ్ణి చూసి నువ్వుకుడి ఐదు వందల గుర్రాలూ, ఒక కుంచెడు బియ్యం విలువ అన్నాడు. ఒక కుంచెడు బియ్యం విలువ కాశీరాజ్యమూ, సామంత రాజ్యాలూ కలిపినంత అని చెప్పాడు. దీన్ని బట్టి, ఆ ఐదు వందల గుర్రాల విలువ, కాశీ రాజ్యమూ, సామంత రాజ్యాలూ కలిపినంత అని అర్థమవుతున్నది. ఇందువల్ల క్రయాధికారి గుర్రాలకు కట్టిన విలువ చాలా న్యాయంగా కనబడుతున్నది," అన్నాడు.

బోధిసత్త్వుడి మాటలకు అందరూ ఆశ్చర్యపోయారు. విచారించగా జరిగినదంతా తెలియవచ్చింది. అప్పుడు కాశీరాజు తన పొరబాటు గ్రహించి, లంచగొండి క్రయాధికారిని పదవి నుంచి తొలగించి, తిరిగి బోధిసత్త్వుణ్ణి ఆ పదవిలో నియమించాడు.





విష్ణు కథ

హిరణ్యకశిపుడు ప్రహ్లాదుణ్ణి ఆలింగనం చేసుకొని, "ప్రహ్లాదా! నీ మూలంగా ఇన్నాళ్ళకు విష్ణుమూర్తిపగతీర్చుకొనే అవకాశం లభించింది!" అని చెప్పి గదను ఎత్తి నరసింహావతారంతో పోరాటానికి తలపడ్డాడు. చివరకు నరసింహం ప్రళయ గర్జన చేస్తూ ఎగిరి, హిరణ్యకశిపుడిపై ఉరికి ఒడిసిపట్టుకొని, సభావుంటపు ద్వారం దగ్గరకు తీసుకు వెళ్ళాడు.

లోపలా, వెలుపలా కాని ద్వారం అరుగు మీద, రాత్రీ, పగలూ కాని సంధ్యాసమయంలో, ఆకాశమూ, భూమీ కాని తన తొడల మీద పెట్టుకొని, సజీవమూ, నిర్జీవమూ కాని గోళ్ళతో, బ్రహ్మవలన పొందిన వరాలన్నిటికీ భిన్నంగా, విష్ణుమూర్తి నరసింహరూపంతో హిరణ్యకశిపుడి రొమ్మునూ, పొట్టనూ భీకరంగా చీల్చి చంపాడు.


రాక్షసులు సమూహంగా నరసింహుణ్ణి ఎదుర్కోడానికి రాగా విష్ణుచక్రం వారిని అంతం చేసింది.

నరసింహుడు రక్తప్రేగుల్ని కంఠహారాలుగా వేసుకొని, ఉగ్రంగా చేస్తున్న అట్టహాసానికి దేవతలు భయపడ్డారు. లక్ష్మీదేవి కూడా భయపడింది. అప్పుడు ప్రహ్లాదుడు నరసింహావతారుణ్ణి స్తుతించి శాంతింపజేశాడు.

తండ్రికి ఉత్తరక్రియలు జరిపి, రాజ్యపాలన చేయవలసిందని చెప్పి ప్రహ్లాదుణ్ణి దీవించి, నరసింహావతారుడైన విష్ణువు అంతర్ధానమయ్యాడు. జయవిజయుల తొలిజన్మ ముగిసింది.

విష్ణుమూర్తి ఆనతిప్రకారం ప్రహ్లాదుడు చిరకాలం రాజ్యపాలనచేసి, కుమారుడైన విరోచనుడికి పట్టంకట్టి, విష్ణుభక్తి తత్పరుడై వనాలకు వెళ్ళాడు.

6. త్రివిక్రమ వామనావతారం



విరోచను డి తర్వాత అతని కువూ రు ఢు బలి రాజ్యానికొచ్చాడు . ీరసాగరవు థనంలో పుట్టిన ఉచ్చైశ్రవాన్ని బలి, తీసుకున్నాడు. రా ్సు లశిల్పి వు య్ఢు అతనికి నేలపైనా, నీటిలోనూ , అంతరి ంలో పొగల గొప్ప వాహి నాన్ని నిర్మించి ఇచ్చాడు .

అవు తం తవు కు దక్కకుండా జరిగిన అన్యాయూ నికి ప్రతీకారంగా దేవతలతో యు ద్దా నికి దిగాడు . దేవతలు అవు తరాువించిన ధైర్యోత్సాహాలతో రాక్షసులను ఎదుర్కొన్నారు. బలి ఇంద్రు డితో గొప్పగా పోరాడాడు . దేవ ప్రవు ఖు లకూ, రా ్సి ప్రవు ఖు లకూ వు ఖా వు ఖీగా, విడివిడి యు ద్ధాలు సాగాయి . ఆ దేవదానవ సంగ్రావు ంలో రా ్సు లు చిత్తుగా ఓడిపోయూ రు . హతు లైన రా ్సు లను రా సుల గురువైన శుక్రాచార్యుడు మృతసంజీ వనీ విద్యను ప్రయోగించి తిరిగి బ్రతికించాడు.

ఓటవు తో బలి వు రింత పట్టుదలతో రా ్సు లందర్నీ కూడగట్టు కొని నాయకుడై, భూ వు ండలం అంతటినీ జయి ంచి, కట్టు దిట్టంగా ఆదర్శవంతమైనపరిపాలనసాగిస్తూ, బలిచక్రవర్తి అనిపించు కున్నాడు . శు క్రుడు అతని చేత నూ రు అశ్వవే ధయూ గాలు చేయి ంచాడు .

బలి విజ ంభించి స్వర్గం వు దకు దాడి చేశాడు. అతని ధాటికి వెరచి ఇంద్రాది దేవ తలు స్వర్గాన్ని వదలి అరణ్యాలు పట్టారు . దిక్పాలకులు బలిచక్రవర్తికి వశవర్తులైమెలగ సాగారు . స్వర్గవు ర్త్య పాతాళ వు ల్లోకాలను బలిచక్రవర్తి ధర్మబద్ధంగా పాలిస్తూ ండగా, ఇంద్రు డి తల్లి అదితి భర్త కశ్యపప్రజాపతితో తన సంతతి వారైన దేవతలు , ఇంద్రు డు , శచీదేవి అరణ్యాల్లో పడు తు న్న పాట్లు చెప్పు కొని, వారికి తిరిగి ఎలాగైనా స్వర్గసావ్రూ జ్యం చేకూరే మార్గం చెప్పమన్నది.

అందుకు విష్ణువును గూర్చి వ్రతం చెయ్య వు ని కశ్యపుడు ఉపదేశించాడు . అదితి విష్ణు మూ ఆరాధించి తృ ప్తిపరిచింది. విష్ణు మూర్తి కడు పున పుట్టి దేవతలకు స్వర్గం సవు కూర్చి పెడతానని చెప్పాడు.

ఆ విధంగా విష్ణు మూఅదితి కశ్యపులకు పొట్టి పిల్లవాడైన కుమారుడుగా పుట్టి, దశావ తారాల్లో ఐదవదైన వామనావతారాన్ని ఎత్తాడు.

వావు న డు ఉపనయు నం పొంది వేద విద్య పై ర్తిచేసి, ఇంద్రు డి తవ్ము డు గా, అదితి అల్లారు వు ద్దు బిడ్డగా పెరిగాడు .

అప్పుడు బలిచక్రవర్తి నర్మదానదీ తీరంలో, యాగాల్లోకెల్లా గొప్పదైన విశ్వజిద్యాగాన్ని

శు క్రుని అధ్వర్యంలో ప్రారంభించి గొప్ప గొప్ప దానాలు చేస్తున్నాడు.


వావు న డు ఒడు గ జందెము, క ష్ణా జినవు, కవు ండలం మొదలైనవాటిని ధరించి గొడు గూ, పాముకోళ్ళూ వేసు కొని, వూర్తీ భవించిన బ్రహ్మతేజస్సుతో బలిచక్రవర్తి దగ్గరికి బయు లు దేరాడు.

బు డి బు డి నడకలతో వస్తున్న వావు న డ్ణి జూసీ, యూ గశాలలో అంతా వు చ్చటపడ్డారు. వావు న డు బలిచక్రవర్తి ఎదు టకు వెళ్ళి జయు ం పిలికాడు.

వావు న డ్ణి చూ డడంతో బలిచక్రవర్తికి వు హదానందం కలిగింది, ''చిట్టినాయు నా! ఎవరు న వ్వూ? వు కుపిచ్చలారని సిరికొత్త వటు వుగా ఎక్కడికి బయు ల్దేరావూ'' అని అడిగాడు.

వావు న డు, ''నీ దగ్గిరికే బయు ల్దేరి వచ్చాను. ఎవర్నని చెప్పేది, అంతా నావారే! అయు నా ఇప్పుడు ఒంటివాణ్ణి; సిరిగలవాడినే, అయు నా ఇప్పుడు యూ చకుణ్ణి! నీ వు త్తా తలు వీరాధివీరు లు, ఇక నీ బలపరాక్రవూ లు దిగంతాలు దాటాయు!'' అని అంటూ ంటే, బలిచక్రవర్తి నవ్వుతూ, ''నీ వూ టలు చిత్రం గావున్నాయు. పరాక్రవు ం గు రించి వూ ట్లాడు తు న్నావూ యు ద్ధం చేయు వు నవూ? నేనిప్పుడు యూ గదీ క్షలో కంకణం కట్టుకొని ఉన్నానాయెను, యు ద్ధప్రసక్తి లేదు వు రి!'' అని వినోదంగా అన్నాడు.

వావు న డు, ''ఎంతవూ ట బలిచక్రవర్తీ! ఏదో నాతో పరిహాసం ఆడావూని, వు హోన్నత బల వి క్రవు డివైన నీ వు ందర భూ వు కి




అంటుకుపోతున్న పొట్టికుంకను నేనెక్కడ? మేటి దాతవై అంతులేని దానాలు చేస్తున్న నీ కీర్తివిని నిన్ను యూ చించి దానం పుచ్చుకోవా లని వచ్చాను!'' అన్నాడు.

''అలాగే పుచ్చుకో, న వ్వూ ఏవు డిగినా ఇస్తాను!'' అని బలిచక్రవర్తి అన్నాడు.

అప్పుడు శు క్రాచార్యు డు బలిచక్రవర్తిని పిలిచి, ''వామనుడెవరో కాదు, విష్ణువు! నిన్ను వంచించి, నీ సర్వస్వాన్నీ హరించడానికి వచ్చాడు. అతనికి ఎటు వంటి దానప్రదా నవూ చేయు వద్దు!'' అని హెచ్చరించాడు.

బలిచక్రవర్తి, ''విష్ణువంతటి వాడు, దేహి అని చేయిచాచగా, నా చేయి మీదై దానం ఇవ్వడం గొప్ప అద ష్టవే కాకుండా, నా ఘన విజయూ న్ని చాటు తు ంది! అంతేగాకుండా, ఇస్తానని లేదనడం అసత్యదోషం కదా!'' అన్నాడు.



శుక్రుడు, ''ఆత్మరక్షణకు అది అసత్యం అనిపించుకోదు. తనకు మాలిన ధర్మం ఆత్మహత్యాపాతకంతో సమానం!'' అన్నాడు.

''ఏది ఏమైనా, అతడు నన్నేమిచేసినా, నేనేమైపోయినా అది నా ఓటమి కాదు, ధర్మ వీరవు అవుతుంది! శిబిప్రముఖుల్లాగ దానశీలుణ్ణి అనిపించుకోవాలనే కీర్తికాంక్ష కూడా నాకులేదు. మీరికితనంతో అడిగినది ఇస్తానని, లేదని తప్పించుకొనే భీరుమాఅనిపించుకోవడం, నాకు సాధ్యం కాదు,'' అని బలి చక్రవర్తి అన్నాడు.

ఆ మాటలకు శుక్రుడు కోపంతో, ''గురువుగా నీ హితవుకోరి చెప్పింది వినకుండా ధిక్కరిస్తున్నావు నీ సర్వస్వాన్నీ, రాజ్యాన్నీ కోల్పోతావు'' అని శపించినట్టు అన్నాడు.

బలిచక్రవర్తి, ''గురుదేవా! నన్ను క్షమించావని వత్తిమాట పడ్డావేగాని, నేను అన్నిటికి తలఒగ్గే దానం ఇవ్వడానికి సిద్ధపడ్డాను గదా! గురుధిక్కారం చేసి పొందిన శాపాన్ని విష్ణుమూర్తి అవులు చేశాడే గాని, అన్యాయంగా బలిని వంచించలేదని విష్ణుమూర్తి మాటరాకుండా నీ శాపం వేలు చేసింది! నీ శాపాన్ని సంతోషంగా స్వీకరిస్తున్నాను!'' అన్నాడు.

శుక్రుడు తెల్లబోయి నిరుత్తరుడై తల వంచుకున్నాడు. బలి వామనుడి దగ్గిరికి వెళ్ళబోతుండగా శుక్రుడు, ''ఓ దానవనాథా! విష్ణుమూర్తి బిచ్చానికి వచ్చి నిన్ను బిచ్చగాణ్ణే చేస్తాడో, అథఃపాతాళానికి అణిచేస్తాడో, ఏంచేసినా చెయ్యవచ్చు. ఈ త్రిలోకాధిపత్యమూ, సంపదలూ, వైభవమూ దేనికి కష్టించి సంపాదించామో శరీరంతర్వాతనే కదా ఏ ధర్మసాధన అయినా!'' అని అన్నాడు.

బలి, ''రాజ్యమూ సంపదలూ సతతమూ మాడేవి కామా ఎలా సంపాదించానో అలాగే పోగొట్టుకోవడం సహజమే కదా. శరీరం కూడా శాశ్వతం కాదు గదా!'' అన్నాడు.

శుక్రుడు, ''నీ వినాశం నీ ఒక్కడిదే కాదు. దానవకులానికే ముప్పు, అవమానమూ తెస్తుందని తెలుసుకో!'' అన్నాడు.

''అంతేకాదు, ఒక దానవుడు ధర్మపాలన చేశాడు, విష్ణుమూర్తి భిక్షపెట్టాడు! అని దానవకులానికంతటికీ ఘనత తెస్తుంది కదా!'' అని బలిచక్రవర్తి వామనుడి దగ్గిరికి వెళ్ళాడు.

భార్య వింధ్యావళి స్వర్ణకలశంతో నీళ్ళు పొయ్యగా బంగారు పళ్ళెంలో వామనుడి పాదాలు కడిగిన నీటిని భక్తితో శిరసున చల్లుకొని, బలిచక్రవర్తి వామనుడితో, ''ఓ వామనరూపా! నీవంటి వాడు దానం కోసం రావడం

నా పి క తం! నీకేం కావాలో అడు గు! సీర లు, సింపిదలు, భవంతు లు, వు ణు లు, పి ందరీ వు ణు లు, సిస్యే త్రాలు, సాప్రా జ్య సిర్వపూ, నా తను మా అన్నీ నీవే!' అన్నాడు.

వాపు న ధ, "వు హాబలీ! నీవ్వావల్లించిన వన్నీ నా కెందు కు? క ష్ణాజినం పి రు చు క్కూర్చొని బ్రహ్మానిష్ఠి జరు పుకోడానికి నా చిట్టి పాదాలతో వూ డు అడు గు ల చోటు చాలు! మూడడుగుల నేల, నీ దిగంతపర్యంతమైన సాప్రా జ్యంలో స్విల్పాతి స్విల్పవే అల్పు నా, నాకు అదే వు ల్లోకాల సాటి!" అన్నాడు.

"ఆ వూ డడు గు లే పుచ్చుకో!" అని బలి చక్రవర్తి జలకలశం వంచి ధారాదత్తం చేయు బోతే నీరు పిడలేదు. శు క్రుడు సూ క్ష్మరూ పింతో జలకలశం తొండంలో అడ్డు పిడి జలధార పిడకుండా చేశాడు.

వాపు న ధ దర్భపుల్లక తీసి దాంతో తొండం లోకి పొడిచాడు. శు క్రుడు కన్ను పొల్పు ఒంటికన్ను వాడయ్యాడు. అడ్డు తొలగి జల ధార బలిచక్రవర్తి చేతి పీ ధు గా వాపు ను డి దోసిటపిడ్డది. దానవిధి పై ర్తి కాగానే, "ఇహి నీ అడు గు లతో వూ డు అడు గు లు నేల కొలిచి తీసు కోవడవే తరవాయి!" అన్నాడు బలి.

వాపు ను డు అవూ ంతంగా అలా అలా పెరిగి విశ్వరూపం ధరించి పొడవు, వెడల్పు, ఎత్తులతో క్రింద, వు ధ్య, పీ ద అనే వూ డిం టినీ ఆక్రపి ంచాడు. ఒక పాదంతో భూ పి సంతటినీ కొలిచాడు. త్రివిక్రపు డైన విష్ణు పూ పాదం నీడలో భూ తలవు ంతా ఌణకాలం పాటు గా గాఢాంధకారం క్రవ్ము కొన్నది. ఆ తరు వాత ఆకాశాన్నంతటినీ కొలిచాడు. సూ ర్య చంద్రాది గ్రహాలు, న క్షత్రవు ండ



లాలన్నీ అతని పాదానికి అంటు కొన్న రేణు మణు గా కనిపించాయి . అప్పుడు బ్రహ్మ తన కవు ండలంలోని జలంతో విష్ణు పాదాన్ని అభిషకించాడు . విష్ణుపాదం నుంచి జారిన నీరు ఆకాశగంగగా స్వర్గమెవు లో వు ందాకినిగా ప్రవహించింది.

''బలిచక్రవర్తీ! వూడో అడుగు ఎక్కడ వెయ్యమంటావు?'' అని త్రివిక్రవుడు అడిగాడు . బలిచక్రవర్తి, ''ఏ త్రివిక్రవూ ! ఇదిగో నా శిరస్సు, దీనిపైవుంచు'' అని తల వంచాడు.

విష్ణు మహావిశ్వరూపాన్ని చాలించి యుథా ప్రకారంగా వామనుడై అతని తలపై పాదాన్ని వేసి, ''బలీ! భూ వ్యూకాశాల్ని సంపూర్ణంగా కొలుచు కొన్న నా పాదం నీ తలను పూర్తిగా కొలవలేక పోతు న్నది సు వీ !'' అన్నాడు .

అప్పుడు ప్రహ్లాదుడు వచ్చి, ''నా వు నువుడు బలి నీకు శత్రువు కాడు , అతణ్ణి అను గ్రహించు !'' అని వావు నుణ్ణి వేడు కున్నాడు .


బలిచక్రవర్తి భార్య వింధ్యావళి, చేతు లు జోడించి నవుస్కరించి, ''వావు నావతారా! నా భర్తకు ఎటు వంటి హానీ జరక్కుండా అను గ్రహించడం నీకు ఉచితం!'' అని భక్తితో ప్రార్థించింది.

వావు నుడు , ''అవ్మూ! నీ భర్తకు హాని తలపెట్టడం ఎవ్వరికీ ఎప్పుడూ శక్యం కాని పని. అందువల్లనేకదా యాచకుడినైనేవచ్చి దానం పుచ్చుకున్నాను ! అతని ధర్మబలం అలాంటిది!'' అని చెపుతూ ప్రహ్లాదుడి వంక చూసి, ''బలి నాకు ఎంత ప్రియుడో తెలుసా?'' అని అంటూ వావు నుడు విష్ణు కళతో విరాజిల్లుతూ పొడవైన వేత్రదండాన్ని పట్టుకుని కనిపించాడు .

''ఓ బలిచక్రవర్తీ! నీ సాటి ఇదివరకు లేదు , ఇకవు ందు ఉండబోదు . ఆదర్శ పాలకులైన చక్రవర్తులలో నీవురే మొదటిది. నిన్ను సు తలానికి పంపిస్తు న్నాను . పాతాళ లోకాలకు అధిపతిగా శాంతిసు ఖాలతో చిరంజీవిగా మాటామానీ భార్య, నీ తాత ప్రహ్లాదుడు నీతోనే మాటార్ . నీ సు తల ద్వారాన్ని, నేనిప్పుడు కనబడు తున్నట్లే దండపాణినై కాపలాకాస్తూ, నీకు రంగా ఉంటాను ,'' అని చెప్పి అంతర్ధానవు య్యాడు .



వృద్ధుడి సమయోచిత బుద్ధి!



స్కాట్‌లాండ్ అత్యద్భుత ప్రకృతి సౌందర్యం నిండిన అందమైన ప్రదేశం. దీనిని పల్లమైన దక్షిణ ప్రాంతం, ఎత్తయిన ఉత్తర ప్రాంతం అని రెండు ప్రధాన ప్రాంతాలుగా విభజిస్తారు.

ఎత్తయిన కొండలు, కోనలు, లోయలు, తటాకాలు, సరస్సులతో ఉత్తర ప్రాంతమంతా సహజ సుందరమైన ప్రకృతి దృశ్యాలతో అలరారుతున్నది. అయితే, ఇక్కడి భూములు మనిషికి ఏమాత్రం లొంగకుండా ప్రకృతిదే పైచేయిగా ఉంటోంది.

అయితే, ఇక్కడ కూడా ఒక మినహాయింపు ఉంది. లాక్ షెల్ అనే సరస్సు తీరం నుంచి లోపలికి వెళితే, రెండు కొండల మధ్య ఇరుకైన కోన ఒకటి తారసిల్లుతుంది. మిగిలిన కోనలన్నీ, రాళ్ళూ రప్పలతో ఎగుడు దిగుడుగా ఎంతో కఠినంగా ఉన్నప్పటికీ ఇది ఒక్కటి మాత్రం చదునైన భూమితో చాలా మృదువుగా కనిపిస్తుంది. ఇదెలా సాధ్యమయింది అనే ఆశ్చర్యం కలుగుతుంది. దీనికి సంబంధించిన ఆసక్తికరమైన కథ ఒకటి ప్రచారంలో ఉంది:

చాలా సంవత్సరాలకు పూర్వం ఈ బుల్లి కోన కూడా చుట్టుపక్కల కోనల్లాగే రాళ్ళు రప్పలతో, బీడు భూములతో, పెద్ద పెద్ద బండరాళ్ళతో నిండి ఉండేది. మనిషి అడుగుమోపడానికి సాధ్యపడేది కాదు. ఇక అక్కడ పైరు పచ్చల మాట సరేసరి. వ్యవసాయం అసాధ్యంగా ఉండేది. అక్కడక్కడ ఉన్న చెక్కలలో పైరు పండించే రైతులు దుర్భర దారిద్ర్యంతో బతికేవారు. అక్కడ దొరికే చాలీ చాలని మేతతో పశువులు కూడా ఆకలితో అలమటిస్తూ చావలేక బతుకుతూ ఉండేవి.

ఆ కోన మధ్యగా చిన్న కొండను ఆనుకుని చిన్న ఇల్లు ఒకటి ఉండేది. ఆ ఇంట్లో వివేకి అయిన ఒక వృద్ధుడు నివసిస్తూండేవాడు. ఆయన మంచి కథలు చెప్పడం వల్ల, ఆయన్ను అందరూ సీయూ నథయిద్ అని పిలిచేవారు. ఆయనకు చాలా విషయాలు తెలుసుననీ, ఏ సమస్యకైనా ఇట్టే పరిష్కారం చూపగలడనీ అందరూ భావించేవారు.

ఒకరోజు ఆ కోనలోని య్పు వకులందర్గూ ఒక పేద్ద బండ పిక్కన సివూ వేశవు య్యా ్యర్ు. తవు బత్రు కుల గ్ర రించి తీవ్రంగా చర్చించార్ు. ఇక్కడే మూడి ఇన్నాళ్ళ్ళ బావుతున్నది చాలు! ఇకోప్పై కూడా ఈ దు ర్భర దారిద్ర్యాన్ని అను భవిస్తూ ఇక్కడే కాలం గడుపిడం అవివేకం. భూ వి వు ధు మూగా ఉండే వేరొక వు ంచి ప్రిదేశానికి వెళ్ళి పొవడం ఒక్కటే వూ ర్గం అన్న నిర్ణయూ నికి వచ్చార్ు. అయ్ు తే, అలాంటి ప్రిదేశం ఎక్కడు న్నదో వాళ్ళకు తెలియు లేదు.



''ఆ సింగతిని సీంవూ న ఛల్లు ద్ను అడు గు దాం,'' అన్నాడు ఒక య్పు వకుడు.

వు ంచి సిలహా అని అందర్గూ కొండదిగి ఆ వృద్ధజ్ఞాని వద్దకువెళ్ళి, ''మన వంశంలోనే అందరి కన్న వే వు అతిాబదబత్రు కుల్ు బత్రు కుత్రు న్నాం. అందు కు వూ ప్రియు త్న లోపిం కారణం కాదు. శ్రవు పిడడానికి సిద్ధంగా ఉన్నాం. కాని కష్టి పిడ డానికి పొలం చె క్కలేదు. కొండలపైను ంచి బండల్ు దొర్లి పిడడం వల్ల వ్యవసాయు ం చేసి కో వడానికి భూ వి కర్ు వల్లు ంది. ఇక్కడి ను ంచి వెళ్ళి పోవాలను కుంటు న్నాం. చు ట్టు పిక్కల పిరిసిరాలను గు రించి బాగా ఎరిగిన తవు ర్ు వ్యవసాయయోగ్యమైన భూమి ఎక్కడున్నదో చెప్పగలరా?'' అని అడిగారు.

సీంవూ నఛల్లు ద కొంతసుమిఖక్షనంగా ఆలో చించాడు. ఆ తరవాత నెమ్మదిగా కిందికి వంగి గు ప్పీట నిండా వు న్ను తీసీ య్పు వ కులకు చూ పిస్తూ, ''ఇంతకన్నా సార వంతమైన మన్ను మరే కోనలోనూ లేదు కదా!'' అన్నాడు.

''నిజవే కావచ్చు. కాని వు న్ను వీ ద పిర్ు చు కుని వున్న బండలను తొలగించడం వూ నవ వూ త్రు లకు సాధ్యవు య్యే పిని కాదు కదా? ఆ శక్తి మాకెక్కడిది?'' అని అడిగార్ు య్పు వకుల్ు.

సీంవూ నఛల్లు ద్, ''అలాగా!'' అంటూ తలుపింకించి, ''వీ సిమస్యిత్ర పిరిష్కరించడానికి నేను ప్రియు త్ని స్తాను. కొన్ని రోజులు ఓపికపిట్టండి,'' అన్నాడు.

ఆ కాలంలో భూ వి వీ ద రా స్సి ల్ు ఉండేవార్ు. కోనకు అను

కుని మళ్ళీ కొండ మీద, దానికి ఆవలా భయంకరులైన ఇద్దరు రాక్షసులు తమలో ఎవరు బలవంతులో తేల్చుకోవడానికి తరచూ ద్వంద్వ యుద్ధం చేస్తూండేవారు. ఆ సంగతి తెలిసిన సియా సఫయిద్ మెల్లగా అక్కడికి వెళ్ళాడు. ఆ సమయంలో రాక్షసులు ఇద్దరూ గొడవపడుతున్నారు. సియా సఫయిద్ వాళ్ళను సమీపించి, "ఇలా గొడవపడుతూ ఉంటే మీ సమస్య ఎప్పటికీ తీరదు," అన్నాడు.

రాక్షసులు పోట్లాట ఆపి, వృద్ధుడికేసి మరి ఏం చేయమంటావు? అన్నట్టు కోపంగా చూశారు.

'నేను చాలా ముసలివాణ్ణి. కాని మీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించగలననే భావిస్తున్నాను. మీ రిద్దరూ కొండదిగి మా కోనలోకి రండి. అక్కడ నేను మీ బలాబలాలను నిరూపించడానికి ఒక మార్గం చెబుతాను. దాంతో మీ ఇద్దరిలో ఎవరు బలవంతులో అందరి సమక్షంలో తేలిపోతుంది," అన్నాడు.

రాక్షసులు సరేనన్నారు.

మరునాడు తెల్లవారగానే కొండ దద్దరిల్లేలాగా అడుగులు వేసుకుంటూ రాక్షసులు ఇద్దరూ కోనకు వచ్చారు. సియా సఫయిద్, కోనలోని ప్రజలు వాళ్ళను సంబరంతో ఆహ్వానించారు.

సియా సఫయిద్, వాళ్ళను సమీపించి, "ఇప్పుడు, మీ ఇద్దరిలో ఎవరు ఈ చిన్నరాతిని దూరంగా ఉన్న కొండశిఖరం మీదికి విసరగలరో చూద్దాం," అంటూ ఒక బండనూ దూరంగా ఉన్న కొండశిఖరాన్నీ చూపాడు.

ఇద్దరు రాక్షసులూ దిక్కులు పిక్కటిల్లేలా నవ్వారు. ఇద్దరూ ఒక్కసారిగా వంగి, పెద్ద పెద్ద బండరాళ్ళను అందిపుచ్చుకుని, గులకరాళ్ళను విసిరినట్టు దూరంగా విసిరికొట్టారు. అవి పడిన చోటు కూడా తెలియనంత దూరంలో పడ్డాయి.

"ఆహా! గొప్పగా విసిరారు! మీ ఇద్దరూ కూడా అమిత బలశాలురే. అందులో అణుమాత్రం సందేహం లేదు. అయితే, ఇద్దరిలో ఎవరు ఎక్కువ వేగంతో విసిరారో నిర్ణయించలేకపోతున్నాను. ఏదీ మరొక్కసారి మరి రెండు బండలను విసిరండి చూద్దాం. అయితే వాటి కన్నా కొద్దిగా పెద్దగా ఉన్న బండలను తీసి విసిరాలి మరి," అన్నాడు వృద్ధుడు.

మరుక్షణమే ఇద్దరు రాక్షసులూ వందలాది మందిసైతం కదిలించలేని బ్రహ్మాండమైన బండను సునాయాసంగా ఎత్తి ఆవలికి విసిరి కొట్టారు. దానిని చూసిన కోన ప్రజలు ఆశ్చర్యంతో నిస్తబ్ధు

నాలు చేశారు. అయితే సీంహా నఘల్డు ద్ వూ త్రం కొంతుసుమిఁచక్షనంగా ఊరు కుని ఆ తరవాత చాలా గంభీ రంగా, ''పీ ఇద్దరిలో ఎవరు బలవంతు లో ఈ పిరీ ´తో తేల్చడం కష్టం. వేరొక పిరీ´ ఆలోచించాను. నేల పీ ద రకరకాల చిన్నా పేద్దా బండలు ఉన్నాయి చూ శారు కదా? ఆ బండ రాళ్ళను మీ ఇద్దరిలో ఎవరెవరు ఎడమ చేత్తో ఎన్నెన్ని రాళ్ళ, కుడిచేత్తో ఎన్నెన్ని రాళ్ళ విసిరి కొట్టగలరో చూ ద్దాం. ఎవరు ఎక్కువ రాళ్ళ విసి రు తారో, వాళ్ళే అ ధిక శ క్తి వ ంతు లన్న వూ ట!'' అన్నాడు.


అంతే. ఇద్దరు రా´సి లూ ´ణంలో కార్యరంగం లోకి ఉరికారు. ఎడంచేత్తో అందిన బండలను అందినట్టు శరవేగంతో ఆవలి కొండకేసి విసిరి కొట్టడం ప్రారంభించారు. బండలు గాలిలోఎగ రు తూన్నప్పుడు భయంకరమైన శబ్దాలు పుట్టాయి.

బండలను ఎత్తి విసిరి విసిరి ఎడవు చేతు ల్లో సిలు పిుటుట్టుగానే, కుడిచేతు లతో బండలను పేకలించి విసిరి కొట్టసాగారు. అలా కోనలోని బండలన్నిటినీ విసిరి కొట్టేసరికి సూ ర్యాస్తివు యు ం కాసాగింది. దరిదాపుల్లో బండ అన్నది కనిపించ లేదు. రా´సి లు కూడా బాగా అలిసిపోయి నిలబడలేక అలాగే కూలబడ్డారు.

సీంహా న ఛల్డు ద వాళ్ళను సిపు పించి, ''పీ రు విసిరిన రాళ్ళను సిరిగ్గాలెక్కించలేకపోవడం వల్ల పీ ఇద్దరిలో ఎవరు ఎక్కువబలవంతు లో ఇంకా నిర్ణయి ంచలేక పోతు న్నాం. కాబట్టి పీ రిద్దరూ ఇప్పుడు వెళ్ళి, పీ రు విసిరగా అత్యధిక దూరంలో పడిన బండను వెతకండి. అది కని పించగానే దానిని వూ దగ్గరికి తీసు కురండి. ఆ తరవాత పీ లో ఎవరు దానిని వు ళ్ళీ అంత దూ రానికి విసిరగలరో పిరీ´ పేడతాం. అప్పుడే పీ ఇద్దరిలో ఎవరు ఎక్కువ బలవంతు లో నిర్ణయి ంచడం సాధ్యవు వుతు ంది,'' అన్నాడు.

దూరంగా పడిన రాయిని వెతుక్కుంటూ ఇద్దరు రా´సి లూ అక్కడి ను ంచి బయ లు దేరారు. బలాబలాలను తేల్చుకోవాలన్న వ్యూ ర్ఖపు పిట్టు దలతో పోరాడు తు న్న తవు బలాన్ని సీంహా న ఛల్డు ద్, తెలివిగా ఉపయోగించుకున్నాడన్న సంగతిని ఇద్దరు రా´సి లూ చివరి వరకూ గ్రహించలేక పోయూ రు. ఆ తరవాత వాళ్ళ కోనకు తిరిగి రాలేదు గనుక, తావు విసిరిన రాళ్ళ కోసం ఇంకా వెతుకుతూనే ఉన్నారని జనం చెప్పుకుంటారు. తూర్పు వైపుగా గాలి వీచేప్పుడు పోట్లాడు కుంటూ రా´సి లు చేసు భీకర ధ్వను లు వినిపిస్తాయని కూడా చెప్పుకుంటారు.

వివేకవంతుడైన సీంహా నఘల్డు ద సివు యు స్ఫూర్తి కారణంగా, రాళ్ళూ రప్పలు నిండిన కోన వ్యవసాయ యోగ్యమైన భూమిగా మారింది. రైతుల శ్రమఫలితంగా ఇవాళ ఉ త్తర స్కాట లాండ్‌లో లాక్‌షెల´సిరస్సు సిపు పింలోని ఆ కోనలో పిండని పింట అంటూ ఏదీ లేదు!





లోభి-పగటి వేషగాడు

ఆ ఊళ్ళో గురువయ్య పెద్ద ధనవంతుడు, కాని ఎంగిలి చేత్తో కాకిని తరవడానికి కూడా వెనుకాడే పరమ లోభి.

ఒకసారి ఆ ఊరికి పగటివేషగాడు వచ్చి, సిన్యాసి వేషం వేసుకుని, "భవతీ, భిక్షాం దేహీ", అంటూ గురువయ్య ఇంటి ముందుకు వచ్చాడు.

ఆ మాటలు గురువయ్యకు కర్ణకఠోరంగా వినిపించాయి. అతను వేగంగా బయటికి వచ్చి, సిన్యాసిని ఒకసారి ఎగాదిగా చూసి, "నీకేమయింది? కుంటివాడివా? గుడ్డి వాడివా?" అంటూ తల మొత్తుకున్నాడు.

మర్నాడు వేషగాడు గుడ్డివాని వేషం వేసుకుని, "అమ్మా, గుడ్డివాడికి దానం చెయ్యండి," అంటూ గురువయ్య ఇంటి ముందుకు వచ్చాడు.

వాణ్ణి చూసి గురువయ్య మండిపడి, "ఏంరా, బిచ్చమెత్తటానికి నువ్వేమయినా కుంటివాడివా, మూగవాడివా? పోరా పో!" అన్నాడు.

మూడోనాడు వేషగాడు ఒంటికాలిపై కుంటుకుంటూ వచ్చి, "బాబూ, కుంటివాణ్ణి, నడవలేను కనికరించండి," అన్నాడు ఎంతో దీనంగా.

వాణ్ణి చూసి గురువయ్య చీదరించుకుంటూ, "నువ్వేమైనా మూగవాడివా, పో" అని తరిమేశాడు.


గురువయ్య ఇంటి ముందుకు వేషగాడు మూగవాడుగా నటించి, గంట వాయించుతూ వచ్చాడు.

గురువయ్య వాణ్ణి చూసి, "నీకేమయిందిరా?" అన్నాడు.

వేషగాడు నోరు తెరిచి, మూగవాడినన్నట్టు అభినయించాడు.

"మూగవాడివా? అయితే ఏం? కాళ్ళూ, చేతులూ సిరిగ్గానే ఉన్నాయే! పని చేసుకోరాదూ?" అంటూ తల మొత్తుకున్నాడు గురువయ్య.

మర్నాడు ఉదయం గురువయ్య భార్యకు వంట ఇంట్లో పెద్ద పాము కనిపించింది.



ఆమె భయంతో పరిగెత్తుకుంటూ, అరుగు మీద కూర్చున్న తన భర్త వద్దకు వెళ్ళి, "అమ్మయ్యో, పాము! బాబోయ్ నాగ పాము!" అని అరిచింది.

గురువయ్య చప్పున లోపలికి వెళ్ళి, కుండల నడుమ తిరుగుతున్న పామును చూసి హడలిపోయి, "పాము! పాము!" అని గట్టిగా కేకలు పెట్టుతూ ఒక్క గెంతున బయటికి వెళ్ళాడు.

ఇరుగు పొరుగు వాళ్ళు అక్కడికి చేరి, "పాము ఎక్కడ? ఏ జాతిపాము? ఏ రంగు? పెద్దదా, చిన్నదా?" అని రకరకాల చొప్పదంటు ప్రశ్నలు వేశారేగాని, సాహసించి ఎవరూ ఇంట్లోకి వెళ్ళలేదు.

ఇంతలో అటుగా ఒక పాములవాడు వచ్చాడు. గురువయ్యకు ప్రాణం లేచి వచ్చింది. అతను ముఖం మీద చెమట తుడుచుకుంటూ, "అబ్బీ, వంటింట్లో నాగ పాము చేరింది. దాన్ని పట్టుకుని మమ్మల్ని కాపాడు," అన్నాడు.

"నాగ పామా? కనబడుతున్నదా!" అని పాములవాడు అడిగాడు.

"లేదు బాబూ, కనిపించటం లేదు. అది కుండల చాటున ఎక్కడో దూరింది," అన్నాడు గురువయ్య.

"అయితే కష్టమే! నాగుపాము పగ పన్నెండేళ్ళంటారు. వదిలి పెట్టదు. దాన్ని ఒక్క దెబ్బకు చంపలేకపోతే చాలా ప్రమాదం!" అన్నాడు పాములవాడు.

"నువ్వే అలా అంటే, మా బోటివాళ్ళ గతి ఏం కాను? నీ శ్రమ ఉంచుకోను లే!" అన్నాడు గురువయ్య దీనంగా.

నూరు రూపాయలకు బేరం ఆడి, పాములవాడు వంటింట్లోకి వెళ్ళి, ఇల్లంతా

వెతికాడు. పాము జాడ కనిపడలేదు. పాము ల వాడు నాగస్వరం ఊదేసరికి, గోడ కన్నంలో నుంచి పాము వచ్చి, ఆడటం ప్రారంభిం చింది. పాములవాడు తటాలున దాని మెడ పిట్టుకుని, దాన్ని బుట్టలోకి పంపించి, బుట్ట మూత నొక్కాడు.

గురువయ్యకు పోయిన ప్రాణం తిరిగి వచ్చినట్టయింది. కాని నూరు రూపాయలు పాము ల వాడికిచ్చేటప్పుడు మళ్ళీ ప్రాణం పోయినంత పనీ అయింది. పాము లవాడు డబ్బు తీసుకుని, గురువయ్యను పొగడుతూ వెళ్ళిపోయాడు.

తీరా విచారిస్తే ఆ పాము లవాడు పిగటి వేషగాడేననీ, తన పెంపుడు పామును వాడే గురువయ్య ఇంట్లోకి పంపికం చేశాడనీ బయట పడింది.

గురువయ్యకు అమితమైన ఆగ్రహం వచ్చింది. అతను అప్పటి కప్పుడే గ్రామాధి కారి వద్దకు వెళ్ళి, పగటివేషగాడు తనను మోసగించాడనీ, వాణ్ణి పిలిచి విచారించి తన డబ్బు తనకు వెంటనే తిరిగి ఇప్పించమనీ అన్నాడు. గ్రామాధికారి పిగటివేషిగాణ్ణి పిలి పించి అడిగాడు.

వాడు జరిగినదంతా వివరంగా చెప్పి, "గురువయ్యగారి లాంటి సంపన్నులే మా లాటి కళాకారులను ఆదుకోక పోతే మా గతి ఏం కాను? మీరే చెప్పండి!" అన్నాడు వినయంగా.

"నువ్వా నీ కళను ప్రదర్శించి బహు మానం పొందితే ఆక్షేపణ ఉండదు. కాని నువ్వు గురువయ్యగారిని మోసగించావు. ఆయనసొమ్ము ఆయనకు తిరిగి ఇచ్చెయ్యి," అన్నాడు గ్రామాధికారి.

పిగటి వేషిగాడు గురువయ్యకు నూరు రూపాయలు తిరిగి ఇచ్చేశాడు.

అప్పుడు గ్రామాధికారి గురువయ్యతో, "కాయలున్న చెట్టునే రాళ్ళతో కొడతారు. ఉన్న వాడినే లేనివాడు పెడిస్తాడు. పొట్టచేత పట్టుకుని వాడు ఊరు వదిలి ఊరు వచ్చాడు. మీలాటివాళ్ళు వాడికి దానం చెయ్యటం ధర్మం. వాడి కొక పాతిక రూపాయలివ్వండి," అన్నాడు.

గురువయ్య పిగటివేషిగాడికి పాతిక రూపాయలివ్వటమే గాక, వాడు నేర్పిన గుణపాఠంతో ఆ రోజు నుంచి తన లోభత్వాన్ని మానుకున్నాడు.



కోపదారి - భయస్థుడు

పూంచాళ్ళ అనే గ్రామంలో బలభద్రయ్య అనే నడికారు రైతు వుండేవాడు. అతడు మహాకోపిష్ఠి. గ్రామంలో ఎవరినీ లెక్కచేసేవాడుకాదు. ఎంతటివాడి మీదనైనా ఖస్సుబుస్సు మంటూ లేచేవాడు. మంచి చెప్పవచ్చినవారినైనా సరే, "నా ముందు నువ్వేపాటి? కాశీలో చదివొచ్చావా? రామేశ్వరం చూసొచ్చావా, ఛీ!" అంటూ ఈసడించేవాడు.

ఒకసారి గడ్డు చలికాలంలో వేకువజామున, నలుగురు గ్రామస్థులతో పాటు, చెరువు గట్టునున్న చింత చెట్టుకింద బలభద్రయ్య కూడా చలిమంట దగ్గర కూర్చున్నాడు. ఉన్నట్టుండి వాళ్ళలో సొట్టయ్య అనేవాడికి, బలభద్రయ్య కప్పుకున్న దుప్పటి చెంగు నిప్పంటుకున్నట్టు కంటబడింది. ఈ సొట్టయ్యకు తల్లిదండ్రులు పెట్టిన అసలు పేరేమోగాని, పిరవు భయస్థుడు కావడంతో, అందరూ వాణ్ణి సొట్టయ్య అని పిలిచేవారు.

సొట్టయ్యకు, బలభద్రయ్య ఎంత గడ్డు కోపిదారో బాగా తెలుసు. దుప్పటి మంట మరి కాస్త రగులుకుని బలభద్రయ్య ఒళ్ళు కాలకముందే హెచ్చరించాలనుకుంటూ, అయినా భయంకొద్దీ, "బలభద్రయ్యా, ఒక సంగతి చెప్పదలిచాను, చెప్పమంటావా?" అన్నాడు.

బలభద్రయ్య, వాడికేసీ కళ్ళురుముతూ చూసీ, "గ్రామంలో సొట్టయ్యగాళ్ళకూ, బక్కయ్యగాళ్ళకూ, నాకు సంగతులు చెప్పేంత పొగరెక్కిందన్న మాట!" అంటూనే, కప్పుకున్న దుప్పటి సగంపైగా కాలి భగభగ మండడంతో, లేచి ఎగిరిగంతేసీ, దుప్పటిని దూరంగా విసిరేస్తూ, సొట్టయ్యను, "ఒరే, మందమతి వెధవా! కప్పుకున్న దుప్పటికి నిప్పంటుకుంటే, ఆ సంగతి చెప్పేందుకు అంత జాప్యం చేస్తావా, ఛీ!" అన్నాడు.

దానికి సొట్టయ్య, "ఏం చేసేది మరి! మహాకోపిదారివి. నీ దుప్పటికి నిప్పంటుకున్నసంగతి చెప్పాలనుకున్నా నీ కోపంతో చెప్పనిచ్చావుకాదు. నేనేమో కాశీలో చదవ లేదు; రామేశ్వరం చూడలేదు," అన్నాడు తొణక్కుండా.



12

ఆర్య

శాంతిపురి సింహాసనాన్ని కుట్రతో ఆక్రమించిన సేనాధిపతి వీరసింహుడు అమృతపురి మీద దండెత్తాలనుకున్నాడు. జమీందారుల నుంచి బియ్యం వసూలుచేసి, పొరుగు రాజ్యం నుంచి ఆయుధాలు కొనుగోలు చేయాలనుకున్నాడు. కాని అతడి ప్రయత్నాలేవీ ఫలించలేదు. పైగా తననే దోషి అంటూ బాణంతో ఒక హెచ్చరిక లేఖ కూడా వచ్చింది. సైనికులను అప్రమత్తంగా ఉండమని ఆజ్ఞలు జారీచేశాడు.

అజ్ఞాత యువరాజు
విచిత్ర సాహస గాథ

చిత్రాలు:
గాంధి అయ్య

కాలం గడుసాగింది. అక్కడ అరణ్యంలో జయానంద ముని వద్ద పెరుగుతూన్న యువరాజు ఆర్య నామధేయంతో ఐదేళ్ళ బాలుడయ్యాడు.

ఆహా! అరణ్యం ఎంత అందంగా వుంది!

భోలా అనే ఏనుగు యువరాజును ఎక్కించుకుని చెప్పిన చోటుకు వెళ్ళేది. మల్లి అనే చిలుక ఎప్పుడూ అతన్ని అంటిపెట్టుకునే ఉండేది.

భోలా! జలకాలాడింది చాలు. పుష్పవనంలోకి వెళదాం పద!

ఆర్యతో పులిపిల్లలు సరదాగా ఆడుకునేవి!

జయానందముని ఆర్యకు విద్యాబోధ ప్రారంభించాడు.

ధ్యానం, ప్రార్థన రెండూ సరిసమానం. అవసరం.

ఓం! ఓం! ఓం!

ప్రకృతి ఓ దివ్యస్వరూపం!


సాయంకాలం గురుశిష్యులిద్దరూ కొండ శిఖరానికి వెళ్ళేవారు. కొన్నిశక్తులను యువరాజుకు తెలియకుండానే, ముని అతనికి ప్రసాదించేవాడు.


ఒకనాటి సాయంకాలం...
స్వామీ, నా తల్లి ఎవరు? నా తండ్రి ఎవరు?


ఆర్యా, నువ్వొక విశిష్ట బాలుడివి నాయనా!
మీరే నా తండ్రి! ప్రకృతే నా తల్లి!


వయసుకు మించిన వివేకం ప్రదర్శిస్తున్నావు!



నీ పట్ల దేవుడి కరుణ ఎప్పుడూ ఉంటుంది!


గురువర్యా! నాకెందుకో ఇవాళ చాలా సంతోషంగా ఉంది!




ఆర్యను దూరం నుంచి ఎవరో ఒక అపరిచిత వ్యక్తి చూడడం జయానందముని గమనించాడు.
ఆ పసివాడు ఎవడై ఉంటాడు?


స్వాగతం! సుస్వాగతం!!


నువ్వు ఎవరి కోసమో వెతుకుతున్నట్టుంది. చెబితే నేనూ సాయపడగలను.
అవును.


తమరు జయానంద మునివరులే కదా? తమకు నా నమోవాకాలు!
అవును, నాయనా! శుభమస్తు!






ఐదేళ్ళలో ఎంత ఎదిగాడు!

రాజునూ, మునినీ గమనించకుండా ఆర్య పులిపిల్లలతో ఆడుకోసాగాడు.

సేనాధిపతి నన్నూ, నా రాణినీ, బిడ్డనూ హతమార్చడానికి కుట్రపన్నాడు. మాకేమయిందో వాడికి తెలియదు. బహుశా నేను మరణించినట్టే వాడు అనుకోవచ్చు.


తమరు సజీవులుగానే ఉన్నారనీ, రాణిగారినీ, యువరాజునూ వెతుకుతూ, ఎప్పుడో ఒకప్పుడు ఇక్కడికి రాగలరనీ నాకు తెలుసు. బిడ్డను నా కప్పగించి మహారాణి కన్నుమూశారు.


ఆ తరువాత ఏమయింది?
అదిగో అక్కడ భూస్థాపితం చేశాము. ప్రశాంతంగా పవళించిన తన తల్లి సమాధి మీద నీ తనయుడు రోజూ పూలను సమర్పిస్తాడు.


శాంతిదేవుడు భార్య సమాధికేసి నడిచాడు...


ఆయన విషాదంతో కుమిలిపోయాడు.
రాణీ! నిన్ను రక్షించుకోలేక పోయాను!


జయానందముని రాజు పక్కన కూర్చుని, ఆయన్ను ఓదార్చాడు.


రాజు కొంతసేపటికి స్థిమితపడ్డాడు. ఉన్నట్టుండి ....
మునివర్యా! నేను నా బిడ్డను కలుసుకోవచ్చా?
నిరభ్యంతరంగా కలుసుకోవచ్చు. అయితే, అతడు తమరిని తన తండ్రిగా గుర్తించడానికి కొంతకాలం పట్టవచ్చు ప్రభూ!
అవును. నిజమే మునివర్యా!
-(ఇంకావుంది)

వంటగ్యాస్ పొదుపు చేద్దాం!



అత్తయ్య ఇంటికి వెళ్ళివచ్చిన వీణను, "అక్కడ సెలవులు హాయిగా గడిపావు కదా?" అని అడిగింది తల్లి.

"చాలా సంతోషంగా గడిపాను. దాంతో పాటు అక్కడ పిప్పిన్నం, బంగాళాదుంపలు వండడం నేర్చుకున్నాను. అంతే కాదు; సుప్రియతో కలిసి అత్తయ్య దగ్గర ఇంకా చాలా వంట విషయాలు నేర్చుకున్నాను," అన్నది వీణ ఎంతో సంబరంగా.

"అలాగా! ఏమేం నేర్చుకున్నావో చెప్పు. నేనూ తెలుసుకుంటాను," అన్నది తల్లి చిన్నగా నవ్వుతూ.

"సుధా అత్తయ్య నాకు వంట గ్యాసును ఎలా పొదుపుగా వాడాలో నేర్పింది. ముందుగానే వంటకు కావలసిన పదార్థాలన్నిటిని సిద్ధం చేసుకుని ఆ తరవాత స్టవ్ ముట్టించాలి. బియ్యం, పప్పు మొదలైన వాటిని ముందుగానే నానబెడితే తొందరగా ఉడుకుతాయి. అలాగే ఫ్రిడ్జ్‌లోనివాటినైతే ముందుగానే బయట తీసిపెట్టి రూం టెంపరేచర్‌కు వచ్చేలా చేసి, ఆ తరవాతే స్టవ్ మీద ఉంచాలన్నమాట!" అన్నది వీణ.

"బావుంది. అయితే వంట చేసేటప్పుడు మరికొన్ని జాగ్రత్తలు కూడా తీసుకుంటే వంటగ్యాసును ఇంకా పొదుపు చేయవచ్చు. రా చెబుతాను," అంటూ తల్లి, వీణను వంటగదిలోకి తీసుకుపోయి వంట చేయడానికి తాను వాడే పాత్రలను చూపింది. అవన్నీ కూడా వెడల్పుగా, అట్టే లోతు లేకుండా ఉండడం వీణ గమనించింది.

"ఇలాంటి వంట పాత్రలు ఉపయోగించడం వల్ల, వేడి అన్నివైపులకూ సమంగా వ్యాపిస్తుంది గనక, వంటగ్యాసును పొదుపు చేయవచ్చు. ప్రెషర్ కుక్కర్‌లో వంట చేయడం ద్వారానే గ్యాసు బాగా పొదుపు చేయవచ్చు. అదే ఉత్తమం. అలా కుక్కర్‌లో వంట చేయలేని వాటిని ఇలాంటి వెడల్పాటి పాత్రలు వాడడం చాలా అవసరం. వంట చేసేటప్పుడు పాత్రల మీద మూత పెట్టడం వల్ల వేడి వృథా కాదు," అన్నది తల్లి.

"ఇవన్నీ నాకు ఇంతవరకు తెలియదు!" అన్నది వీణ ఆశ్చర్యంగా.

"ఇప్పుడు తెలుసుకున్నావుగా. చాలా సంతోషం. ఉడకడం ప్రారంభమయ్యాక మంటను తగ్గించాలి. పెద్ద బర్నర్ కన్నా చిన్న బర్నర్ ఉపయోగించడం మంచిది. ఎందుకంటే, గ్యాసు తక్కువగా ఖర్చవుతుంది. అంతే కాదు. ఇంధనం ఒకే తీరుగా, అడ్డు లేకుండా సరఫరా కావడానికి వీలుగా బర్నర్లను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి," అన్నది తల్లి.

"ఆహా! వంట చేయడంలో ఎన్నెన్ని మెళకువలు! ఇదీ ఒక చదువే. వంటగది చదువు మాట" అన్నది వీణ సంతోషంగా.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

విజ్ఞాన వీచికలు :

కంఠస్వరం



ఒక్కొక్కరి కంఠస్వరం ఒక్కొక్క విధంగా, విలక్షణంగా ఉంటుందని మనకు తెలుసు. ప్రపంచంలో ఏ ఇద్దరి కంఠస్వరాలూ, వాళ్ళు కవలలయినా సరే-అచ్చం ఒకే లాగా ఉండవు.

ఒక్క మాట మాట్లాడాలన్నా సరే, తటిలో వందలాది కణాలు ఒక్కసారిగా కదలాలి. మన కంఠభాగంలోని స్వరపేటికకు అసంఖ్యాకమైన శబ్దాలు పుట్టించే శక్తి ఉంది. ఈ స్వరపేటిక దృఢమైన మృదులాస్థితో తయారైనది. దాని లోపలి వైపున రెండువైపులా రెండు మడతలు గల కణాలు పెరుచుకుని వాటి మధ్య ఖాళీ ఏర్పరుస్తాయి.

స్త్రీల కంఠస్వరంకన్నా పురుషుల కంఠస్వరం పెద్దగా, స్పష్టంగా ఉంటుందన్నది మనకు తెలిసినదే. పురుషుల స్వరపేటికలు పొడవైన స్వర తంత్రులతో స్త్రీల స్వరపేటికలకన్నా పరిమాణంలో పెద్దవిగా ఉండడమే దీనికి కారణం.

మన పరిసరాలు :

తల్లకిందులుగా కనిపించే చెట్టు!

భూమి లోపల వ్యాపించవలసిన వేళ్ళు పైన ఆకాశంలో కదలాడుతున్నట్టు కనిపించే చెట్లను మీరెప్పుడైనా చూశారా? ఆకులు రాలిపోయి, కొమ్మారెమ్మలలో మాత్రమే కనిపించే చెట్లు మనకు ఒక్కొక్కసారి అలా అనిపిస్తాయి.

అయితే, ఆఫ్రికాలోనూ, ఆస్ట్రేలియా లోనూ తల్లకిందులుగా కనిపించే బావోబాబ అనే ఒక బ్రహ్మాండ వైన వృక్షం ఉంది. దీనికాండం తొర్రలో వందలాది మంది తలదాచుకోవచ్చు. 30 అడుగులు (9 మీ.) అడ్డుకొలతగల కాండంతో 60 అడుగుల (18 మీ.) ఎత్తు వరకు పెరిగే ఈ వృక్షాలు 3,000 సంవత్సరాల వరకు జీవిస్తాయి!

ఈ బావోబాబ వృక్షాలు చూడడానికి చాలా విచిత్రంగా ఉంటాయి. మరీ ఆకులు రాలిపోయినప్పుడైతే కొమ్మలూ, చిన్న చిన్న రెమ్మలూ, చిన్నా పెద్దా వేళ్ళలా ఆకాశంలోకి పాకుతున్న భ్రమను కల్పిస్తాయి. దీని కాండం రాగిరంగుతో తళతళా మెరుస్తూవుంటుంది.



విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?

మొట్టమొదటి తాళం చెవులు

తాళం చెవులు ఎలా ఆరంభమయ్యాయి అని మీరెప్పుడైనా ఆలోచించారా? వాటికీ ఒక చరిత్రవుంది. అయితే, ఆరంభకాలంనాటి తాళం చెవులకూ, ఇప్పుడు మనం ఉపయోగిస్తున్నవాటికీ పోలికలేదు.

ప్రాచీన నైనెవా నగర శిథిలాలను బట్టి, దాదాపు 5000 సంవత్సరాలకు పూర్వమే ఈజిప్టులో తాళం చెవులు ఉపయోగించేవారని కనుగొనబడింది. గాళ్ళలో



ఇముడే పెద్ద పెద్ద కొయ్య బోల్టు తాళాలు తయారు చేసేవారు. గాడి మీద కదిలే కొయ్య దిమ్మలు అమర్చేవారు. గడియ లోపలకి రాగానే, ఆకర్షణశక్తి కారణంగా దిమ్మలు గడియ లోని రంధ్రాలలో పడి బిగుసుకుపోయేవి. ఆ తరవాత తాళం చెవితో, ఆ దిమ్మలను పైకెత్తే వరకు గడియ గట్టిగా బిగుసుకుని ఉండేది. ఈజిప్టు తాళంచెవి, తలుపుకు బోల్టువున్న ఒకవైపున మాత్రమే పనిచేసేది. గ్రీకులు ఉపయోగించిన తాళంచెవి ఆకారంలోనూ పరిమాణంలోనూ కొడవలిని పోలి ఉండేది. రోమనులు ఉపయోగించిన తాళంచెవులు ఒక చోటి నుంచి మరొక చోటికి తీసుకువెళ్ళడానికి వీలుగానూ, డూప్లికేట్లు తయారు చేయడం కష్టంగానూ ఉండేవి.

లోకజ్ఞానం :

భక్తులు - గురువులు

1. శ్రీకృష్ణ భక్తితో రాజభోగాలను త్యజించిన భక్తురాలు ఎవరు?





2. సిక్కుల పవిత్ర గ్రంథమైన 'ఆది గ్రంథ్'లో ఏ ఏ గురు బోధలు ఉన్నాయి?

3. మహారాష్ట్ర అహ్మద్‌నగర్ సమీపంలో నివసించిన ఒక మహనీయుణ్ణి మహమ్మదీయులు, హిందువులు భక్తితో కొలిచేవారు. ఆ సాధువు పేరేమిటి?





4. ఆదిశంకరులు స్థాపించిన ఐదు మఠాలలో ఒకటి తమిళనాడులో ఉంది. అది ఏది?

5. రామానుజాచార్యులు స్థాపించిన మతం పేరేమిటో తెలుసా?



(సమాధానాలు 66వ పేజీలో)

ఫోటో వ్యాఖ్యల పోటీ



ఈ ఫొటోలకు ఒక్క మాటలోగాని,
చిన్నవాక్యంలోగాని వ్యాఖ్యలు రాయగలరా?
రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.



SOURAA



SOURAA

వ్యాఖ్యలను కాంపిటీషన్ పోస్టుకార్డు పైన రాసి ఈ నెల 25వ తేదీలోగా మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు ఆగస్టు 2004 సంచికలో ప్రచురిస్తాం. ఉత్తమమైన వ్యాఖ్యకు రూ.100 బహుమానం.

ఫొటో వ్యాఖ్యల పోటీ: చందమామ, 82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ,
ఈక్కాట్టుతాంగల్, చెన్నై - 600 097.

అభినందనలు

ఏప్రిల్ నెల పోటీ ఫలితాలు

పి. విజయ
C/o. కె. కోటేశ్వరరావు
ఉడా కాలనీ (వినాయక గుడి)
గాజువాక, విశాఖపట్నం (ఆం. ప్ర)

ఫొటో వ్యాఖ్యల పోటీ:



మొదటి ఫొటో : కలిసికట్టుగా చేస్తాం!
రెండవ ఫొటో : కలకాలం ఉండేలా వేస్తాం!!

సమాధానాలు

1. మీరాబాయి
2. గురునానక్
3. షిర్డీసాయి బాబా
4. కాంచీమఠం
5. అహోబిలం

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor : B. Viswanatha Reddi (Viswam)

CHANDAMAMA (TELUGU) JUNE 2004 REGD ... (CCR)-590/03-05
REGD. WITH REGISTRAR OF NEWSPAPER FOR INDIA NO. 1114/57
LICENSED TO POST WITHOUT PREPAYMENT NO ... /03-05 FOREIGN ... /4/03-05



